RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 295 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

గురువారం 09, మార్చి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## పోలీస్‌ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**మహిళా సాధికారత సాధించినప్పుడే అభివృద్ధి**

**- జిల్లా ఎస్పీ ఏ.భాస్కర్**



కోరుట్ల, మార్చ్ 08 (ప్రజామంటలు): పట్టణం లోని కట్కం సంగయ్య ఫంక్షన్ హాల్ లో కోరుట్ల పోలీస్ శాఖ అధ్వర్యంలో అంతర్జాతీయ మహళా దినోత్సవ కార్య క్రమంను వివిధ కళాశాలల విద్యార్థినులచే నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ ఏ.భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా

మిగతా... 2లో





## మోదీ ప్రియమైన ప్రధాని కాదు...

# పిరమైన ప్రధాని

**ఆదానీ లాంటి వారికే ఆయన ఆపన్నహస్తం**

**తెలంగాణ లాంటి అభివృద్ధి ఎక్కడా లేదు**

**మహిళకు 1550 కోట్ల రూపాయల రుణాలు**

**పంచాయితీరాజ్ ఆధ్వర్యంలో అద్భుతమైన ప్రగతి**

**అందుకే అవార్డులు అన్నీ మన పల్లెలకే వస్తున్నాయి**

**మంత్రి ఎర్రబెల్లి లాంటి వ్యక్తిని కాపాడుకోవాలి**

**తొర్రూరు సభలో మంత్రి కెటిఆర్ వెల్లడి**

మహబూబాబాద్,మార్చి8(ప్రజామంటలు): మోదీ ప్రియమైన ప్రధాని కాదని..పిరమైన ప్రధాని అంటూ మోడీపై మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. ప్రధాని మోదీ అదానికి దోచిపెడు తున్నారని ఆరోపించారు. తమతో పాటే అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో ఏవర్గానికి ఏం చేసిందని ప్రశ్నించారు. తొర్రూరులో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి కేటీఆర్ మాట్లా డరు. అక్రమ సంపాదనతో ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. మతపరమైన మంటలు పెట్టి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని మండి పడ్డారు. ప్రియమైన ప్రధాని కాదు...పిరమైన ప్రధాని అని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో విద్యుత్ కోతలు లేవన్నారు. 1550 కోట్ల రూపాయలను మహిళా రుణాలను ఇస్తున్నామని తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో గొప్ప కార్యక్రమాలు జరుగుతున్నా యని కొనియాడారు. అందుకే మన రాష్ట్రానికి అవార్డులు వస్తున్నాయని సంతోషాన్ని వ్యక్తం చేశారు. నాడు గ్రామాల్లో అభివృద్ధి ఎలా ఉంది...ఇప్పుడు ఎలా ఉందో ఆలోచించండని సూచించారు. 65 ఏళ్లు అధికారంలో ఉన్న వాళ్లు చేయలేని పనులు ఇప్పుడు చేస్తున్నామన్నారు. తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధికి 25 కోట్ల రూపాయలు కేటీఆర్ ప్రకటించారు. మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు అనుభ వజ్ఞుడైన రాజకీయ నాయకుడని కొనియాడారు. ఎర్రబెల్లి దయాకర్‌రావును కడుపులో పెట్టుకుని కాపాడు కోవాల న్నారు. వచ్చే ఎన్నికల్లో తమ సిరిసిల్ల కంటే పాలకుర్తిలో దయాకర్‌రావును ఎక్కువ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. దేశంలోనే అత్యుత్తమ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అని అన్నారు. తొర్రూరులో మహిళా దినోత్సవ వేడుకల్లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 20వేల మంది మహిళలతో నిర్వహించిన భారీ బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తొర్రూరులో సభ పెడుతున్నాం రావాలని ఆహ్వానించారు. వడ్డీ లేని రుణాలు రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చే రూ.750కోట్లు, అభయహస్తానికి సంబంధించిన రూ.545 కోట్ల తొర్రూరు మహిళ సాక్షిగానే ఇస్తాను అని చెప్పారు. స్త్రీ నిధికి సంబంధించి రూ.5.69 కోట్లు, బ్యాంకు లింకేజీ పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన రూ.204కోట్లు ఇక్కడి నుంచే ఇస్తామని చెప్పి ఆహ్వానించినందుకు ధన్యవాదాలు. రూ.1,550 కోట్లు మహిళా దినోత్సవం రోజు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆడబిడ్డలకు

మిగతా... 2లో

## ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసు

# ప్రకంపనలు

**కెసిఆర్ తనయ కవితకు ఇడి నోటీసులు**

**9న విచారణకు రావాలని ఆదేశాలు**

**15 తరవాత వస్తానంటూ కవిత లేఖ**

**కవితకు నోటీసులపై భగ్గుమన్న బిఆర్ఎస్ నేతలు**



హైదరాబాద్,మార్చి8(ప్రజామంటలు): ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసు ప్రకంపనలు సృష్టిస్తోంది. విచారణకు 9న గురువారం హాజరు కావాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఇడి లేఖ రాసింది. అయితే ముందస్తు బిజీ షెడ్యూల్ కారణంగా తాను విచారణకు హాజరు కాలేనని వెంటనే కవిత కూడా బదులిచ్చారు. ఈ మేరకు ఈడీకి ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. మార్చి 9న ఈడీ విచారణకు హాజరుకాలేనని లేఖలో తెలిపారు. ఈ నెల 15 తర్వాత విచారణకు వస్తానని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 10న ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద దీక్ష ఉన్నందున సమయం కావాలని కోరారు. ముందస్తు అపాయింట్‌మెంట్స్ ఉన్నందున.. మీరు చెప్పిన టైంలో విచారణకు హాజరుకాలేనని స్పష్టం చేస్తూ.. ఈడీకి కవిత లేఖ రాశారు. ఈ లేఖకు ఈడీ ఎలాంటి సమాధానం ఇస్తుందనే ఆసక్తికరంగా మారింది. 9వ తేదీన విచారణకు హాజరుకావాలని.. కవితకు ఈడీ నోటీసులు పంపించింది. మార్చి 10న మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం.. ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర దీక్ష చేయనున్న క్రమంలో కవిత ఈడీకి లేఖ రాసింది.

మిగతా... 2లో

## అంతర్జాతీయ మహిళా

# దినోత్సవ కానుక

- **తెలంగాణలో ఆరోగ్యమహిళా పథకం**
- **కరీంనగగర్‌లో లాంచనంగా ప్రారంభించిన మంత్రులు**
- **మహిళల కోసం ప్రత్యేకంగా వంద ఆస్పత్రుల ఏర్పాటు**



కరీంనగర్, మార్చి 8 (ప్రజామంటలు):అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆరోగ్య మహిళా పథకాన్ని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు కరీంనగర్ జిల్లాలో బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. మహిళల కోసం ఆరోగ్య మహిళ అనే కొత్త పథకాన్ని తీసుకొచ్చామని తెలిపారు. ఆరోగ్య మహిళ పథకంలో 8 రకాల చికిత్సలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ పథకం కింద 100 ఆస్పత్రులు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఆరోగ్య మహిళా కేంద్రాల్లో మహిళా సిబ్బంది మాత్రమే ఉంటారని మంత్రి స్పష్టం చేశారు. మహిళల సంక్షేమ కోసం ఆరోగ్య లక్ష్మి, కల్యాణలక్ష్మి,

మిగతా... 2లో



### మాది న్యూట్రిషన్ పాలిటిక్స్

# బీజేపీది పార్టీషన్ పాలిటిక్స్

- **తెలంగాణ మహిళలకు ఒకేరోజు మూడు కానుకలు**
- **కరీంనగర్ వేదికగా ప్రకటించిన మంత్రి హరీష్ రావు**

కరీంనగర్, మార్చి 8 (ప్రజామంటలు): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ అక్కాచెల్లెళ్లకు మూడు కానుకలను అందించారని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ఒకటి ఆరోగ్య మహిళ, రెండోది న్యూట్రిషన్ కిట్స్ మూడోది రూ. 750 కోట్ల వడ్డీ లేని రుణాలు అని మంత్రి స్పష్టం చేశారు. కరీంనగర్ వేదికగా ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, పట్టణంలోని మార్క్‌ఫెడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి హరీశ్ రావు ప్రసంగించారు. ఈ సందర్భంగా

మిగతా... 2లో

## కేంద్రం తెలంగాణకు

# ఏం చేసిందో చర్చిద్దాం..

**బిఆర్ఎస్‌కన్నా బిజెపి మెరుగైన పాలన ఇస్తుంది**

**కవితకు నోటీసులపై అతిగా ఎందుకు స్పందించాలి**

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శలు**

మహబూబ్‌నగర్,మార్చి8(ప్రజామంటలు): కేంద్రం తెలంగాణకు ఏం చేసిందో చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి




అన్నారు. ప్రగతిభవన్ నుంచి ఫాంహౌజ్‌కు వెళ్లేందుకు సీఎం కేసీఆర్ మూటాముల్లె సర్దుకోవాలన్నారు. బీఆర్ఎస్ కంటే వందశాతం మెరుగైన పాలన అందించే సత్తా బీజేపీకి ఉందన్నారు. మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే మాఫియా రెచ్చిపోతుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈడీ కేసు విషయంలో కవిత నీతివంతురాలైతే ఎందుకు గగ్గోలు పెడుతున్నారని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కవితకు ఈడీ నోటీసులు జారీ చేసిన విషయమై కిషన్ రెడ్డి స్పందించారు. కవితను

మిగతా... 2లో

## వైభవంగా ఉగ్ర నరసింహ డోలోత్సవం

**భక్తులతో కిటకిటలాడిన ధర్మపురి క్షేత్రం**

**(రామ కిష్టయ్య సంగన భట్ల)**




ధర్మపురి మార్చ్ 08 (ప్రజా మంటలు): నలసింహ స్వామి క్షేత్రంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహ, వేంకటేశ్వర బ్రహ్మోత్స వాలలో అంతర్భాగంగా బుధ వారం సాయంత్రం శ్రీ ఉగ్ర నారసింహుని తెప్పోత్సవ, డోలోత్సవాలను వైభవోపే తంగా నిర్వహించారు. సాయంత్రం క్షేత్ర సనాతన సాంప్రదాయ పద్ధతిలో ఉగ్రనారసింహ స్వామి ప్రధానాలయం నుండి వేదమంత్రోచ్చాటనల, మంగళవాద్యాలతో, భక్తజనం తోడు రాగా స్వామి ఉత్సవ మూర్తులను జయజయ ధ్వనాలతో ఊరేగించి, బ్రహ్మ పుష్కరిణి లోనికి కోనేరు ఉత్తర ద్వారం గుండా వేంచేపు చేయగా, అప్పటికే కోనేటిలో సోపానాలపై ఆసీనులై వేచియున్న భక్తజనం తమ ఇష్ట దైవాన్ని ఘనంగా స్వాగతించారు.

అజ్ఞాత భక్తునిచే ప్రత్యేక నూతన నిర్మిత, బహూకఅత హంస రూపు బల్లకట్టుపై స్వామిని ఆసీనులజేసి కోనేటి నీటిపై అయిదు ప్రదక్షిణలు నిర్వహించారు. బ్రహ్మ పుష్కరిణి సోపానాలపై నున్న భక్త జన సమూహం ప్రదక్షిణలను మెట్లపై నుండి అనుసరించారు. బుక్కా, గులాలు ఇత్యాది పూజా ద్రవ్యాలు ఉత్సవ మూర్తులపై చల్లి భక్తి శ్రద్దలతో కైమోడ్పులిడి

మిగతా... 2లో

## ప్రజానాడి




### బతుకమ్మ ముసుగులో

# లిక్కర్ స్కామ్

- **కెసిఆర్ బిడ్డకు తప్ప ఇతరులకు భద్రత ఏదీ**
- **కవిత తీరుపై మండిపడ్డ వైఎస్ షర్మిల**
- **ట్యాంక్‌బండ్‌పై రాణీరుద్రమ, చాకలి ఐలమ్మకు నివాళి**
- **ఆకస్మిక ధర్నాతో ట్రాఫిక్ జామ్..అరెస్ట్ చేసిన పోలీసులు**

హైదరాబాద్,మార్చి8(ప్రజామంటలు): కెసిఆర్ బంగారు తెలంగాణలో ఆయన కూతురు, ఎమ్మెల్సీ అయిన ఒకే ఒక్క మహిళకు రక్షణ ఉందని.. సీఎం కేసీఆర్ బిడ్డకే భద్రత ఉందని, మిగతా వారికి రక్షణ లేదని.. వైఎస్సార్టీపీ చీఫ్ వైఎస్ షర్మిల మండిపడ్డారు. కేసీఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కవిత బతుకమ్మ ముసుగులో లిక్కర్‌స్కామ్‌కు పాల్పడిందని

మిగతా... 2లో




## కవితకు నోటీసులతో తెలంగాణకు ఏం సంబంధం..?

- **కవిత వ్యాక్యలపై బిజెపి నేతల ఎదురుదాడి**
- **తప్పు చేసి తప్పించుకునే యత్నాలు**
- **చట్టం ముందు ఎవరైనా తలవంచక తప్పదు**
- **బిజెపి నేతలు బండి, అర్వింద్, కిషన్ రెడ్డి, డికె అరుణ వ్యాఖ్యలు**

హైదరాబాద్,మార్చి8(ప్రజామంటలు): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఈడీ నోటీసులు కేంద్ర కక్ష సాధింపు చర్యలో భాగమే అంటూ బీఆర్ఎస్ నేతలు చేసిన ఆరోపణలపై బీజేపీ ఎదురుదాడికి దిగింది. కవితకు ఈడీ నోటీసులపై బీజేపీకి సంబంధమేమిటని ఎదరుదాడికి దిగారు. ఈ సందర్బంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. కేసీఆర్ బిడ్డ కవిత తెలంగాణ పరువు తీశారన్నారు. మహిళా దినోత్సవం జరుపుకునే హక్కు బీఆర్ఎస్‌కు లేదని విమర్శలు గుప్పించారు. సీబీఐతో బీజేపీకి సంబంధం ఏంటని ఆయన ప్రశ్నించారు. తమ తప్పును కప్పిపుచ్చుకునేందుకే



బీజేపీపై ఎదురుదాడి చేస్తున్నారని మండిపడ్డారు. తప్పు చేయ కుంటే కవిత తన నిజాయితీని

మిగతా... 2లో

## మోదీ ప్రియమైన ప్రధాని కాదు...
# పిరమైన ప్రధాని

**మొదటి పేజీ తరువాయి..**

రాష్ట్ర ప్రభుత్వం తరపున, సీఎం కేసీఆర్ తరపున చిరుకానుకగా అందజేయడం జరుగుతున్నది. ఎర్రబెల్లి దయాకర్‌రావు భారతదేశంలోనే అత్యుత్తమ పంచాయతీరాజ్ శాఖ మంత్రి. నేను చెప్పిన మాటకాదు. కేంద్ర ప్రభుత్వం ఎప్పుడు ఏ సందర్భంలో అవార్డులు ప్రకటించినా.. ఎక్కడ అత్యుత్తమ గ్రామ పంచాయతీలు ఉన్నయ్ అంటే.. తెలంగాణలోనే ఉన్నయని కేంద్రం స్వయంగా చెబుతున్నదని అన్నారు. సంసద్ ఆదర్శ గ్రామీణ యోజన పథకం ఉన్నది. పార్లమెంట్ సభ్యులు తమ నియోజకవర్గంలోని ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకొని, దాన్ని అభివృద్ధి చేయడం కార్యక్రమం ఉద్దేశం. సంసద్ ఆదర్శ గ్రామీణ యోజనలో భారతదేశంలో అతి ఉత్తమమైన 20 గ్రామ పంచాయతీలు ఎక్కడ ఉన్నయ్ లెక్క తీస్తే.. అందులో 19 మన తెలంగాణలోనే ఉన్నయ్. గత



ఆరు నెలలకు సంబంధించిన ర్యాంకుల విడుదలయ్యాయి. త్రీస్టార్, ఫోర్‌స్టార్ పేరుతో జిల్లాలకు స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్స్, రేటింగ్స్ వచ్చాయి. పంచాయతీరాజ్ శాఖతోనే ర్యాకులు వస్తాయి. త్రీస్టార్, ఫోర్‌స్టార్‌లో ఒకటి నుంచి ఆరు ర్యాంకులకు అవార్డులు ఇస్తే.. ఇందులో నాలుగు జిల్లాలు తెలంగాణావే ఉన్నయ్. పల్లె ప్రగతి కార్యక్రమంలో రాష్ట్రంలో ఏ గ్రామానికి వెళ్లినా సీఎం కేసీఆర్ మార్గదర్శకత్వంలో పంచాయతీరాజ్ శాఖ అద్భుతమైన కార్యక్రమాలు చేపడుతున్నది. గ్రామస్థాయి వార్డు సభ్యుడు, కార్యదర్శి నుంచి రాష్ట్ర స్థాయి అధికారుల వరకు అందరూ సీఎం కేసీఆర్ ఆలోచన మేరకు పని చేస్తున్నందుకే అవార్డులు వస్తున్నయని కెటిఆర్ అన్నారు. ఇకపోతే పర్వతగిరి మండలం ఏనుగల్లులో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ పర్యటించారు. ఏనుగల్లుకు చేరుకున్న కేటీఆర్‌కు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏనుగల్లులో క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో కలిసి మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. ఏనుగల్లులో నైపుణ్యం కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. 30 పడకల ఆస్పత్రి కూడా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని కేటీఆర్ స్పష్టం చేశారు.

## మాది న్యూట్రిషన్ పాలిటిక్స్ బీజేపీది పార్టీషన్ పాలిటిక్స్

**మొదటి పేజీ తరువాయి..**

బిజెపి తీరును ఎండగట్టారు. మాది న్యూట్రిషన్ పాలిటిక్స్ అయితే.. బీజేపీది పార్టీషన్ పాలిటిక్స్ అని మంత్రి విమర్శించారు. కులం, మతం పేరుతో వారు విభజన చేయాలని చూస్తే, మేము సంక్షేమం కోసం ఆలోచన చేస్తున్నాం అని స్పష్టం చేశారు. కర్ణాటక, మహారాష్ట్ర ఏ రాష్ట్రానికి పోయినా, తెలంగాణ వంటి పథకాలు అమలు చేయాలని అడుగుతున్నారని తెలిపారు. తెలంగాణ పథకాలు అమలు చేయకుంటే, తమ ప్రాంతాలను తెలంగాణలో కలపాలని కోరుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. మహిళలు ఎంతో మంది అనారోగ్యంతో బాధపడుతున్నారు.



వాటికి పరిష్కారంగా ఆరోగ్య మహిళ ప్రారంభించాం అని మంత్రి తెలిపారు. క్యాన్సర్, రక్త హీనత, గర్భసంచి, అధిక బరువు, పోషకాహార లోపం వంటి సమస్యలతో బాధపడుతున్నారు. ఆర్థిక పరమైన ఇబ్బందులు, అవగాహన లేక, సమస్య ఉన్నా ఇతరులకు చెప్పలేక మీకు మీరే బాధపడుతుంటారు. ఈ క్రమంలో మహిళల సమస్యలను పరిష్కరించేందుకే ఆరోగ్య మహిళ ప్రారంభించామని తెలిపారు. 8 రకాల ఆరోగ్య సమస్యలకు ఆరోగ్య మహిళ ద్వారా పరిష్కారం లభిస్తుందన్నారు. పరీక్షలు చేస్తారు, మందులు, వైద్యం అందిస్తారు. వ్యాధి తీవ్రత బట్టి అవసరం మేరకు, ప్రభుత్వ పెద్దాసుపత్రికి రిఫర్ చేస్తారు. రిఫరల్ ఆసుపత్రుల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తాం, అక్కడ కూడా ప్రత్యేకంగా మద్దతు అందించి చికిత్స అందిస్తారని హరీశ్‌రావు తెలిపారు. ప్రతి మంగళవారం పూర్తిగా మహిళా వైద్య సిబ్బంది ఉండి వైద్యం అందిస్తారు. ప్రస్తుతం 100 ఆసుపత్రులు ప్రారంభిస్తున్నాం. రాబోయే రోజుల్లో 1200 సెంటర్లకు పెంచుతాం అని మంత్రి ప్రకటించారు. మహిళ లందరూ ఆరోగ్య మహిళా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని హరీశ్‌రావు కోరారు. శ్రీరామ నవమి పండుగ అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా న్యూట్రిషన్ కిట్స్ అందిస్తాం అని మంత్రి హరీశ్‌రావు వెల్లడించారు. బిడ్డ పుట్టగానే కేసీఆర్ కిట్స్, బిడ్డ పుట్టక ముందే న్యూట్రిషన్ కిట్ అందజేస్తామని ప్రకటించారు. పేద మహిళల కోసం ఆలోచించి ముఖ్యమంత్రి దీన్ని ప్రారంభిస్తున్నారని స్పష్టం చేశారు. నెయ్యి, ప్రోటీన్ మిక్స్ పౌడర్, కర్జూర పండ్లు, గోళీలు ఉంటాయన్నారు. పిల్లలు ఆరోగ్యంగా పుట్టాలనే ఉద్దేశంతో రాష్ట్రంలోని అందరు గర్భిణులకు ఇవ్వబోతున్నాం అని ప్రకటించారు. ఎవరూ అడగకముందే, సీఎం కేసీఆర్ మహిళల కోసం ఆరోగ్య మహిళ, కేసీఆర్ కిట్స్, న్యూట్రీషన్ కిట్స్, ఆరోగ్య మహిళ, కల్యాణ లక్ష్మి, ప్రత్యేక గురుకులాలు.. ఇలా అనేక కార్యక్రమాలు ప్రారంభించారని హరీశ్‌రావు గుర్తు చేశారు. వడ్డీ లేని రుణాలు రూ. 750 కోట్ల రుణాలు విడుదల చేసినట్లు మంత్రి హరీశ్‌రావు తెలిపారు. మీ ఖాతాల్లో జమ చేస్తున్నారు. మిగిలిన మొత్తం రెండో దఫాగా జూన్ నెలలో ఇస్తామని చెప్పారు. మంత్రి గంగుల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం తెలంగాణకు ఏం చేసిందో చర్చిద్దాం..

**మొదటి పేజీ తరువాయి..**

తలవంచమని ఎవరూ చెప్పటం లేదన్నారు. తప్పులు లేకుంటే నిజాయితీని నిరూపించుకోవాలన్నారు. తెలంగాణ సమాజం అంటే మీ కుటుంబమేనా.. అని ప్రశ్నించారు. 'ఢిల్లీకి వెళ్లి లిక్కర్ వ్యాపారం చేసింది.. సెల్ ఫోన్ ఫోన్లు పగల కొట్టింది.. అక్రమార్కులతో చేయి కలిపింది ఎవరో చెప్పాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈడీ కేసుతో బీజేపీకి సంబంధం లేదన్నారు. నోటీసులకే ఉలిక్కి పడితే ఎలా.. అరెస్టు చేయలేదు కదా..? అన్నారు. అసెంబ్లీలో చర్చించాల్సిన అంశాలు.. ప్రగతి భవన్ డైనింగ్ టేబుల్ మీద నాలుగున్నర కోట్ల ప్రజల భవితవ్యం నిర్ణయిస్తున్నారని విమర్శించారు. దళిత బంధు.. బీఆర్ఎస్ బంధుగా మారిందన్నారు.

## ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసు
# ప్రకంపనలు

**మొదటి పేజీ తరువాయి..**





కవిత రాసిన రిక్వెస్ట్ లేఖకు ఈడీ సానుకూలంగా స్పందిస్తుందా.. లేక షెడ్యూల్ ప్రకారమే హాజరు కావాలని ఆదేశిస్తుందా అనేది ఆసక్తి రేపుతోంది. ప్రస్తుతం అరుణ్ రామచంద్ర పిళ్లయ్ కస్టడీ మార్చి 13వ తేదీతో ముగుస్తుంది. కవిత మాత్రం 15వ తేదీ వరకు గడువు కోరింది. వీళ్లిద్దరినీ కలిసి విచారణ చేయాలనేది ఈడీ షెడ్యూల్ పెట్టుకుంది. ఈడీ సమయం ఇస్తే.. పిళ్లయ్ కస్టడీని పొడిగించాల్సి ఉంటుంది. కవితను ఎప్పుడు విచారించాలి.. ఎలా విచారించాలి.. కవిత లేఖను పరిగణలోకి తీసుకోవాలా లేదా అనేది ఈడీ చేతుల్లోనే ఉంది. రాజకీయరంగంలో మహిళలకు తగిన ప్రాతినిధ్యం కల్పించడానికి సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలన్న డిమాండ్‌తో కవిత 10న జంతర్‌మంతర్ వద్ద ధర్నాకు దిగుతోంది. మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి ఆమోదించాలని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష పార్టీలు మహిళా సంఘాలతో కలిసి భారత్ జాగృతి ఈ నెల 10న జంతర్ మంతర్ వద్ద ఒకరోజు నిరాహార దీక్షను తలపెట్టినట్లు కవిత తెలిపారు. ఈ క్రమంలోనే మార్చి 9న ఢిల్లీలో విచారణకు రావాల్సిందిగా ఈడీ నాకు నోటీసులు జారీ చేసింది. చట్టాన్ని గౌరవించే పౌరురాలిగా నేను దర్యాప్తు సంస్థలకు పూర్తిస్థాయిలో సహకరి స్తాను. కానీ ధర్నా, ముందస్తు అపాయింట్‌మెంట్ల రీత్యా విచారణకు హాజరయ్యే తేదీపై న్యాయ సలహా తీసుకుంటాను అని కవిత ముందు పేర్కొన్నారు. ఇలాంటి చర్యలతో బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సీఎం కేసీఆర్‌ను, బీఆర్ఎస్ పార్టీని లొంగ తీసుకోవడం కుదరదని బీజేపీ తెలుసుకోవాలి. సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగాడుతూనే ఉంటాము. దేశ అభ్యున్నతి కోసం గొంతెత్తుతాము. ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి తెలంగాణ ఎప్పటికీ తలవంచబోదని ఢిల్లీలో ఉన్న అధికారకాంక్షపరులకు గుర్తుచేస్తున్నాను. ప్రజల హక్కుల కోసం ధైర్యంగా పోరాటం చేస్తాము అని కవిత స్పష్టం చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ నోటీసులపై ఈ రకంగగా కవిత స్పందించారు. నోటీసులు అందాయని.. వాటిపై న్యాయ నిపుణులతో చర్చిస్తున్నట్లు వెల్లడించారు. మార్చి 9వ తేదీ విచారణ రావాలని నోటీసుల్లో ఉందని.. అయితే ముందస్తు అపాయింట్ మెంట్స్ ఉన్నందున.. రేపటి విచారణకు హాజరు కావాలా లేక నోటీసులపై లేఖ రాయాలా అనేది.. న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. దర్యాప్తు సంస్థలకు పూర్తిగా సహకరిస్తానని వెల్లడించారు. ఈ క్రమంలో ఆమె తన అనుచరులు, న్యాయ నిపుణులతో చర్చించి విచారణకు 15 తరవాత వస్తానని ఇడికి లేక రాశారు. మరోవైపు కవితకు ఇడి నోటీసులపై బిఆర్ఎస్ నేతలు భగ్గుమన్నారు. కావాలనే రాజకీయంగా అణగదొక్కే ప్రయత్నాల్లో భాగమని విమర్శించారు. బిజెపికి రోజులు దగ్గరపడ్డాయిన విమర్శించారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ కానుక

**మొదటి పేజీ తరువాయి..**

కేసీఆర్ కిట్ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. మహిళల భద్రత కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా షీ టీమ్స్





ఏర్పాటు చేశామన్నారు. మిషన్ భగీరథ పథకం అమలు చేసి ఆడబిడ్డలకు నీటి కష్టాలు తీర్చామని మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు.

ధుమేహం, రక్తపోటు, రక్తహీనత, ఇతర సాధారణ పరీక్షలు, ఓరల్, సర్వైకల్, రొమ్ము క్యాన్సర్ల స్క్రీనింగ్..ధైరాయిడ్ పరీక్ష, సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించడం. అయోడిన్ సమస్య, ఫోలిక్ యాసిడ్, ఐరన్ లోపంతో పాటు, విటమిన్ బీ12, విటమిన్ డి పరీక్షలు చేసి చికిత్స, మందులు అందజేస్తారు. మూత్రకోశ సంబంధిత ఇన్ఫెక్షన్లు, పెల్విక్ ఇన్‌ఫ్లమేటరీ వ్యాధుల పరీక్షలు చేస్తారు. మోనోపాజ్ దశకు సంబంధించి పరీక్షల అనంతరం అవసరమైన వారికి హార్మోన్ రీప్లేస్మెంట్ థెరపీ చేయడంతోపాటు కౌన్సిలింగ్‌తో అవగాహన కలిగిస్తారు. నెలసరి సమస్యలపై పరీక్షలు చేసి వైద్యం అందిస్తారు. సంతాన సమస్యలపై ప్రత్యే కంగా పరీక్షలు చేసి అవగాహన కలిగించడం, అవసరమైనవారికి అల్ట్రాసౌండ్ పరీక్షలు చేస్తారు. సెక్స్ సంబంధిత అంటువ్యాధుల పరీక్షలు చేసి అవగాహన కలిగిస్తారు.

అవసరమైన వారికి వైద్యం అందిస్తారు. బరువు నియంత్రణ, యోగా, వ్యాయామం వంటివాటిపై అవగాహన కలిగిస్తారు. ఆడబిడ్డల ఆరోగ్యం కోసం ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని చేపట్టిన ఘనత సీఎం





కేసీఆర్‌దని మంత్రి గంగుల కమలాకర్ కొనియాడారు. ఈ గొప్ప కార్యక్రమాన్ని కరీంనగర్ నుండి ప్రారంభించిన మంత్రి హరీశ్ రావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కరీంనగర్ బుట్టిరాజారాం కాలనీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 'ఆరోగ్య మహిళ' కార్యక్రమాన్ని మంత్రులు హరీశ్ రావు, గంగుల కమలాకర్ కలిసి పథకాన్ని ప్రారంభించారు. ఆడబిడ్డల సంరక్షణ, ఆరోగ్యం కోసం ఇప్పటివరకు ఏ సీఎం ఈ విధంగా ఆలోచించలేదని తెలిపారు. మహిళా ఆరోగ్యంగా ఉంటే..ఆ ఇల్లు ఆరోగ్యంగా ఉంటుందని కేసీఆర్ ఆరోగ్య మహిళా పథకాన్ని తీసుకువచ్చారన్నారు. ఆరోగ్య మహిళ పథకం ఇటు మన దేశంలోనే కాదు ప్రపంచంలోని ఏ దేశంలో కూడా లేదని మంత్రి గంగుల చెప్పారు. గొప్ప గొప్ప పథకాలన్నీ తెలంగాణలోనే అమలవు తున్నాయని వ్యాఖ్యానించారు. 'తల్లి నవ్వితే ఇల్లు నవ్వుతుంది.. ఇల్లు నవ్వితే పల్లె నవ్వుతుంది.. పల్లె నవ్వితే పట్టణం నవ్వుతుంది.. పట్టణం నవ్వితే తెలంగాణ నవ్వుతుంది.. తెలంగాణ నవ్వితే సీఎం కేసీఆర్ నవ్వుతారు' అని గంగుల కమలాకర్ పేర్కొన్నారు.

# బతుకమ్మ ముసుగులో లిక్కర్ స్కామ్

**మొదటి పేజీ తరువాయి..**

ఆరోపించారు. మహిళల మీద ఎంతో ప్రేమ ఉన్నట్లు మహిళా రిజర్వేషన్ల కోసం మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో కవితకు తప్ప ఎవరికీ భద్రత లేదన్నారు. విచ్చలవిడి మద్యం వల్లే రాష్ట్రంలో మహిళలపై దాడులు జరుగుతున్నాయని, దీనిపై కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. కవిత ఆడదై ఉండి సిగ్గులేకుండా లిక్కర్ స్కాం చేశారని మండిపడ్డారు. బతుకమ్మ ముసుగులో కవిత లిక్కర్ స్కాంకు పాల్పడ్డారని ఆరోపించారు. మహిళా దినోత్సవం సందర్భంగా వైఎస్ షర్మిల హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై రాణి రుద్రమ, చాకలి ఐలమ్మ విగ్రహాలకు నివాళి అర్పించారు. అనంతరం రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులకు నిరసనగా ట్యాంక్‌బండ్ రోడ్డుపై దీక్షకు దిగారు. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. అక్కడ దీక్షకు అనుమతి లేదని చెప్పిన పోలీసులు ఆమెను అరెస్ట్ చేసి బొల్లారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అంతకు ముందు మీడియా తో మాట్లాడిన షర్మిల.. మహిళల గౌరవం కోసం కేసీఆర్ బిడ్డ కొట్లాడుతుందట... అసలు బీఆర్ఎస్ పార్టీలో మహిళలకు రిజర్వేషన్ ఉందా? అని ప్రశ్నించారు. ఉంటే ఎంత మంది మహిళలకు ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చారు అని ప్రశ్నించారు. తెలంగాణలో ఇద్దరు మహిళ మంత్రులున్నా వాళ్ళు డమ్మీలని వ్యాఖ్యలు చేశారు. కవిత ఎంపీగా ఓడిపోతే ఎమ్మెల్సీ ఇచ్చారన్నారు. తెలంగాణలో విద్యార్థినిలకు బాత్ రూంలు కూడా లేవన్నారు. తెలంగాణలో విద్యార్థినిలు పీరియడ్స్ రావొద్దని టాబ్లెట్స్ వేసుకుంటున్నారని వైఎస్సార్టీపీ చీఫ్ తెలిపారు. తెలంగాణ మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా దినోత్సవం ఒక్కరోజు మహిళలకు గౌరవం ఇవ్వడం తర్వాత మర్చిపోవడం కేసీఆర్‌కు అలవాటుగా మారిందన్నారు. ఎక్కడ మహిళ గౌరవించబ డుతుందో అక్కడే అభివృద్ధి జరుగుతుందని.. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. మహిళ భద్రత గురించి ప్రభుత్వం గొప్పలు చెబుతోంది కానీ రిపోర్ట్స్ చూస్తే మహిళలపై అత్యాచారాల విషయంలో సౌత్ ఇండియాలో తెలంగాణ టాప్‌లో ఉందని పేర్కొన్నారు. బంగారు తెలంగాణలో మద్యం, డ్రగ్స్ ఏరులై పారడం వల్ల మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. మహిళలపై దాడుల గురించి





కేసీఆర్ ఏం సమాధానం చెప్తారో చూడాలని అన్నారు. మహిళలని ఓట్లేసే యంత్రాలుగా చూస్తున్నారని విమర్శించారు. భరోసా యాప్ పత్తా లేకుండా పోయిందని.. అది కాళేశ్వరంలో మునిగిపోయిందా అంటూ నిలదీశారు. మహిళలపై కేసీఆర్ ప్రభుత్వానికి, పార్టీకి చిత్తశుద్ధి ఉందా అని ప్రశ్నించారు. తెలంగాణలో మహిళల పరిస్థితి ల్యాండ్ మైన్‌పై బ్రతుకుతున్నట్టు ఉందన్నారు. బీఆర్ఎస్ ముఖ్యనేతలే మహిళలను ఇబ్బందిపెడుతున్నారని తెలిపారు. మహిళల భద్రతపై రివ్యూ చేశారా ఎంక్వైరీ చేశారా అని అడిగారు. డబ్బులున్న వాళ్ళకి ఒక న్యాయం.. సాధారణ ప్రజలకు ఒక న్యాయమా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్‌ను అనరాని మాటలన్న వ్యక్తికి బుద్ధి చెప్పాల్సింది పోయి మంచి అవకాశాలు కల్పిస్తారా అని మండిపడ్డారు. ప్రజల పక్షాన మాట్లాడుతుంటే ఎవడెవడో బెదిరించారని.. దాడులు చేశారని వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## కవితకు నోటీసులతో తెలంగాణకు ఏం సంబంధం..?

మొదటి పేజీ తరువాయి..

నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఎవరు అవినీతి చేసినా.. చట్టానికి అతీతులు కాదన్నారు. కవిత లిక్కర్ కుంభకోణాన్ని తెలంగాణ సమాజానికి ముడి పెట్టడం ఏంటని ప్రశ్నించారు. గతంలో ఎంతో మందిని విచారణ సంస్థలు విచారించాయని... కవిత కొత్తేం కాదని బండి సంజయ్ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఈడీ నోటీసులివ్వడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత స్పందించిన తీరును బీజేపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ తలవంచదంటూ స్పందించటాన్ని తప్పుబడు తున్నారు. తెలంగాణ ఆత్మగౌరవం అంటే కవిత ఒక్కరే కాదంటున్నారు. కవిత వ్యాఖ్యలకు బీజేపీ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ ఎప్పుడూ ఎవరికీ తలవంచలేదు కానీ ఇప్పుడు ఢిల్లీ లిక్కర్ స్కాంలోలో మీ ప్రమేయం ఉందని ఈడీ చెప్పడంతో దేశం ముందు సిగ్గుతో తలవంచుతోందని విమర్శించారు. 2014 నుంచి 2018 వరకు కేసీఆర్ కేబినెట్ లో ఒక్క మహిళ కూడా లేదన్నారు. దీనికి కవిత ఆధిపత్య ధోరణెలి కారణమన్నారు. 2019 ఎన్నికల్లో కవిత ఓడిపోయిన తర్వాత నెపోటిజం కోటాలో ఎమ్మెల్సీ అయిన కవిత లిక్కర్ స్కాంలో కీలక కుట్రదారుగా ఉన్నారన్నారని ఆరోపించారు. లిక్కర్ స్కాం నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే మహిళా రిజర్వేషన్ బిల్లు పేరుతో కవిత జంతర్ మంతర్ వద్ద దీక్ష చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు నోటీసులపై కేంద్ర మంత్రి, బీజేపీ సీనియర్ నేత కిషన్ రెడ్డి స్పందించారు. లిక్కర్ దందా చేసింది మీరు.. అక్రమంగా కోట్లు సంపాదించింది మీరు.. దాన్ని వదిలేసి కేంద్ర ప్రభుత్వం, బీజేపీ పార్టీలపై విమర్శలు చేయటం ఏంటని ప్రశ్నించారు. ఈడీ నోటీసులు ఇస్తే తప్పేంటి అని నిలదీశారు. తప్పు చేయకపోతే ఫోన్లు ఎందుకు పగలగొట్టారని కేంద్రమంత్రి ప్రశ్నించారు. చేసిన తప్పులు అన్నీ చేసి.. మీ తప్పులపై నోటీసులు ఇస్తే.. తెలంగాణ సమాజానికి ముడిపెట్టి.. రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. లిక్కర్ స్కాంలో కవితతోపాటు అందరికీ నోటీసులు ఇచ్చారని.. ఆమెకు ప్రత్యేకంగా ఏమీ ఇవ్వలేదని బీజేపీ మహిళా నేత డీకే అరుణ అన్నారు. దీన్ని కక్ష సాధింపుగా బీఆర్ఎస్ రాజకీయం చేస్తుందని.. తెలంగాణ ఆత్మగౌరవం అంటే కవిత ఒక్కరే కాదని.. తెలంగాణ సమాజం అని వ్యాఖ్యానించారు. మహిళలపై కేంద్రానికి చిత్తశుద్ధి ఉందని.. ఈడీ విచారణలో అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయన్నారు.

## వైభవంగా ఉగ్ర నరసింహ
# డోలోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

ప్రార్థించారు. అనంతరం కోనేరు మధ్య భాగానగల వేదికపైనున్న భోగ మటపంలోని ఊయలలో స్వామిని అసీనుల గావించి డోలోత్సవం విర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య భక్తులు ఇరుకైన మార్గం గుండా ప్రవేశించి మొక్కులు తీర్చుకున్నారు.

స్వామి డోలు ఊగుచుండగా దర్శించిన భక్తులకు వేద పండితులు చతుర్వేద మంత్ర పఠనాలతో ఆశీస్సులు అంద చేశారు. జయజయ ధ్వానాలు మిన్నంటగా, పూజా ద్రవ్యాలను చల్లి భక్తులు తమ ఇష్ట దైవాన్ని కొలిచారు. అర్చకులు శ్రీనివాసాచార్య, వంశీ, విజయ్ లచే భక్తులు తులసీ కంకణాలను కట్టించు కున్నారు. ఆధ్యాత్మిక ప్రాసంగికులు వొజ్జల నరహరి శర్మ పౌరాణిక ఘట్టాలను కళ్ళకు కట్టినట్లు వివరించారు. ప్రముఖ గాయకులు నరసింహ శతక పద్యాలు వినిపించారు. దేవ స్థానం ఈఓ శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో, అభివఅద్ది కమిటీ అధ్యక్షుడు ఇందారపు రామయ్య, సభ్యులు, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ నేతఅత్వంలో ఏర్పాట్లు చేయగా ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర్, ఎస్ ఐ కిరణ్ నేతఅత్వంలో జగిత్యాల జిల్లాలోని ప్రత్యేక పోలీసు బలందాలు, హోంగార్డులు, ఎలాంటి అవాంఛనీయాలు చోటు చేసుకోకుండా బందోబస్తు చర్యలు చేపట్టారు.

ఉగ్ర నారసింహునికి భక్తజన నీరాజనం

ధర్మపురి క్షేత్రంలో సనాతన సంప్రదాయరీతిలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో అంత ర్భాగంగా, ఉదయా తూర్పం దేవాలయాలను తెర వగా, సంప్రోక్షణం అనంతరం దేవస్థానం వంశపారం పర్య యాజ్ఞికులు కందాళై పురుషోత్తమాచార్య, వేద పండితులు రమేశ శర్మ మార్గ దర్శకత్వంలో యజ్ఞా చార్యులు వామనాచార్య, అర్చకులు నేరేళ్ళ శ్రీనివాసా చార్య, కిరణ్, విజయ్, వంశీ, అలంకఅత లక్ష్మి సమేత ఉగ్ర నారసింహుని ఆలయాలలో, దేవస్థానం ఏసీ, ఈఓ శ్రీనివాస్ పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రధానంగా ఉగ్ర నారసింహాలయంలో చాలామంది భక్తులకు పూనకం రావడం, తమ భవిష్యత్తును, మంచిచెడులను భక్తులు అడిగి తెలుసు కోవడం కనిపించింది. కాగా శ్రీయోగానంద నారసింహుని తెప్పోత్సవ, డోలోత్సవాల సందర్భంగా ఆలయానికి గణనీయ ఆదాయం సమకూరింది.

## పోలీస్‌ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన మాట్లాడుతూ మహిళలు సాధికారత సాధించాలంటే విద్యా ,క్రమ శిక్షణ చాలా అవసరం అని తెలిపారు. సృష్టిలో అందరి కంటే దైర్య వంతురాలు, రూప శీలి, సహనశీలత కలిగిన మహిళలను భగవంతుడు సఅష్టించాడని కానీ...ప్రపంచం లో దేనినైనా సఅష్టించే శక్తి కేవలం స్త్రీ కి భూ మాతకు మాత్రమే కలదని పేర్కొన్నారు. ఆధునిక యుగంలో జరుగుతున్న విధానాలను సరి చేయడానికి మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. లక్ష్యం పెద్దగా ఉండాలని ,దానిని సాధించ డానికి సోసల్ మీడియా (ఫేస్ బుక్, ఇన్స్టా గ్రామ్, వాట్స్ ఆప్ ) అనే వ్యసనానికి దూరంగా ఉండాలి అని కోరారు. నిజామాబాద్ జిల్లాలోని సిరికొండ గ్రామానికి చెందిన మాలావతి పూర్ణ అనే 13 సం.ల విద్యార్థిని అతి చిన్న వయసులోనే ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి గిన్నిస్ బుక్ రికార్డ్‌లో స్థానం సంపదించుకుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులకు ఉపన్యాస పోటీని నిర్వహించారు. ఈ పోటీలలో రామకృష్ణ డిగ్రీ మరియు పీజీ కళాశాల విద్యార్థిని రుచిషాకు ప్రథమ బహుమతి,పి.ఆర్.బి.ఎం జూనియర్ కళాశాల విద్యార్థిని వైష్ణవికి ద్వితీయ బహుమతి లభించాయి. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ అన్నం లావణ్య అనీల్, ఎంపిడిఓ నీరజ, జగిత్యాల స్పెషల్ బ్రాంచ్ సిఐ రాజశేఖర్ రాజు, కోరుట్ల సిఐ ఎం.ప్రవీణ్ ,ఎస్.ఐ లు చిర్ర సతీశ్ ,రాం చంద్రం,సుదీర్ రావు, మహిళా సిబ్బంది సౌజన్య(షీ టీమ్) , స్వర్ణ(మేడిపెల్లి కానిస్టేబుల్) , రాజశ్రీ (కోరుట్ల హెడ్ కానిస్టేబుల్), ఆయా కళాశాలల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గన్నారు.





# అయేషా జీవితం స్ఫూర్తిదాయకంగా..

### మహిళా కాంగ్రెస్ అధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు..

**జగిత్యాల మార్చ్ 08 (ప్రజా మంటలు):** మహిళలు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు లభించడం లేదని, అయేషా జీవితం స్ఫూర్తిదాయకంగా తీసుకొని మహిళలు ముందుకుపోవలని, ప్రతికూల పరిస్తితుల్లో సైతం ముందుకు సాగుతున్న పద్మ స్థైర్యం, జీవితం అందరికీ స్ఫూర్తి దాయకం జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి సూచించారు. జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పుట్టుకతో రెండు చేతులు లేకపోయినా ఆత్మవిశ్వాసంతో ఉన్నత చదువులు చదివిన అయేషాను, పెట్రోల్ బంక్ నిరహిస్తున్న పద్మను శాలువాతో ఘనంగా నిర్వహించారు.

ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హాజరై, మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ, అన్ని ప్రతికూల పరిస్థితులు తట్టుకొని ముందుకు సాగుతున్న మహిళలు అభినందనీయులు అన్నారు. పుట్టుకతో రెండు చేతులు లేకపోయినా కాళ్ళతో రాస్తూ, పిజి వరకు చదివిన అయేషాను ప్రభుత్వం గుర్తించి, ప్రోత్సహించాలని, ఉపాధి కల్పించా ల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని ఆయన అన్నారు.

## నేతాజీ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు.

**జగిత్యాల మార్చి 08 (ప్రజా మంటలు) :** జగిత్యాల బ్రాహ్మణ వీధి హరిహరాలయం హనుమాన్ చాలీసా భక్త బృందం మహిళలచే స్థానిక నేతాజీ ఒకేషనల్ జూనియర్



కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ధైర్యంగా ముందుకు వెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో భాగంగా వివిధ క్రీడలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు

## డయల్ 100 కాల్ కి తక్షణమే స్పందించి 2 నిమిషాలలో కెనాల్ లో దూకబోయిన వృద్ధురాలిని కాపాడిన బ్లూ కోల్డ్ కానిస్టేబుల్.

**జగిత్యాల మార్చి 08 (ప్రజా మంటలు) :** జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ధరూర్ కెనాల్ దగ్గర కోడిమ్యాల మండలం కొండాపూర్ కు చెందిన వృద్ధురాలు సోమవారం ఎస్సారెస్ కెనాల్లో దూకి ఆత్మహత్యానికి పాల్పడుతుందని గమనించి అక్కడే ఉంటూ చిరు వ్యాపారం నడుపుకుంటున్న కుడుకల లక్ష్మణ్ అనే



వ్యక్తి వెంటనే డయల్ 100 కి కాల్ చేయగా ఆ పరిసరాల్లో విధులు నిర్వహిస్తున్న బ్లూకోట్ కానిస్టేబుల్ నరేష్ సంఘటన స్థలానికి 2 నిమిషాలలో వెళ్లి ఆ యొక్క వృద్ధురాలని కాపాడి హాస్పిటల్ కి తరలించి తగిన చికిత్స చేయించడం జరిగింది. కెనాల్ లో దూకబోతున్న వృద్ధురాలిని చూసి డయల్ 100 కు సమాచారం అందించిన కూడకల లక్ష్మణ్, డయల్ 100 కాల్ కి తక్షణమే స్పందించి 2 నిమిషాల లో కెనాల్ లో దూకబోయిన వృద్ధురాలిని కాపాడిన బ్లూ కోల్డ్ కానిస్టేబుల్ నరేష్ ను జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఎస్పీ శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలో గడిచిన రెండు నెలల్లో సుమారు 4099 డయల్ 100 కాల్స్ రాగా వాటన్నిటికీ తక్షణమే స్పందించి పరిష్కరించడం జరిగిందని. కావున జిల్లా ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లో, ఆపద సమయాల్లో నైనా డయల్ 100 కాల్స్ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.

## మహిళా మోర్చా సోషల్ మీడియా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు.

**జగిత్యాల మార్చి 08 (ప్రజా మంటలు) :** ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మహిళా మోర్చా నిర్మల కిషోర్ పిలుపుమేరకు గుంతకల్ పట్టణ బిజెపి మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు లావణ్య బిజెపి మహిళా మోర్చా సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ వనగంది విజయలక్ష్మి బిజెపి జిల్లా మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మ ఆధ్వర్యంలో పార్టీలో సీనియర్ నాయకురాలు పార్టీలో యాక్టివ్ గా పాల్గొంటూ ఎన్నో సేవ కార్యక్రమాలు చేసినటువంటి బిజెపి రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి కాకుమాను విజయలక్ష్మికి మరియు అనేక మంది మహిళలకు



చేతివృత్తుల్లో ఉపాధి కల్పించినటువంటి శ్రీమతి మాలతి ని శాలువాతో సత్కరించి సన్మానించడం జరిగింది. మహిళలకి స్వీట్స్ పంచి మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం చేసినటువంటి సంక్షేమ పథకాలన్నీ కూడా మహిళలకి వివరించడం జరిగింది నరేంద్ర మోడీ మహిళలకి ఇస్తున్నటువంటి ప్రాముఖ్యత గురించి వారికి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిమి రామాంజనేయులు గారు బిజెపి మహిళా మోర్చా సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ వనగంది విజయలక్ష్మి, జిల్లా మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు జి పద్మ, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు ఎం లావణ్య, బిల్డింగ్ సెల్ జిల్లా కన్వీనర్ గుర్రం సూర్యనారాయణ, బిజెపి సీనియర్ నాయకులు బండారు కృష్ణమూర్తి మరియు ఎక్కువ సంఖ్యలో మహిళలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## మహిళా కాంగ్రెస్ అధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు.

**జగిత్యాల మార్చి 08 (ప్రజా మంటలు) :** జగిత్యాల జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం పుట్టుకతో రెండు చేతులు లేకపోయినా ఆత్మవిశ్వాసం తో ఉన్నత చదువులు చదివిన అయేషా నీ, పెట్రోల్ బంక్ నిర్వహిస్తున్న పద్మను శాలువాతో ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హాజరై, మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ అన్ని ప్రతికూల పరిస్థితులు తట్టుకొని ముందుకు సాగుతున్న మహిళలు అభినందనీయులు అన్నారు. పుట్టుకతో రెండు చేతులు లేకపోయినా కాళ్ళ తో రాస్తూ, పిజి వరకు చదివిన అయేషాను ప్రభుత్వం గుర్తించి, ప్రోత్సహించాలి. ఉపాది కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. కాంగ్రెస్ పాలనలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేసినం. అన్నిరంగాల్లో మహిళలు సేవ దృక్పథం తో పని చేస్తున్నారు. తెలంగాణ లో మహిళలకు ఆశించిన మేరకు ప్రోత్సాహకం లభించడం లేదు. అన్ని వేళలా అడ బిడ్డలకు అండగా నిలుస్తామని జీవన్ రెడ్డి అన్నారు. అనంతరం మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు లభించడం లేదన్నారు. ప్రతికూల పరిస్తితుల్లో సైతం ముందుకు సాగుతున్న అయేషా, పద్మ లు స్థైర్యం, జీవితం అందరికీ స్ఫూర్తి దాయకం అన్నారు.

# సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించి మహిళ సాధికారిత సాధించినప్పుడే అభివృద్ధి

● **జిల్లా ఎస్పీ శ్రీ ఎగ్గడి భాస్కర్.**

**జగిత్యాల మార్చి 08 (ప్రజా మంటలు) :** సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించి మహిళ సాధికారిత సాధించినప్పుడే అభివృద్ధి సాధ్యమని జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ అన్నారు. బుధవారం పట్టణంలోని కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్ లో కోరుట్ల పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థినిలతో కలిసి అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ప మాట్లాడుతూ... మహిళలు ఎంతో శక్తివంతులని, ఆ మహిళలే భగవంతుడ్ని సృష్టించారని, అలాంటి మహిళలకు మన సమాజంలో ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. యువత ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని క్రమశిక్షణతో చదివి భవిష్యత్తులో రాణించాలన్నారు మహిళల కోసం రిజర్వేషన్లు ఉన్నాయని మహిళల హక్కులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మారుమూల ప్రాంతంలో తండాకు చెందిన మాలోవత్ పూర్ణ అతి చిన్న వయసులోనే ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించి గిన్నిస్ బుక్ లో పేరు సాధించిందని ఆమె ప్రతి ఒక్కరికి ఆదర్శం అన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లు సోషల్ మీడియాకు దూరంగా



ఉండాలన్నారు. ముఖ్యంగా సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని , ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పట్టుదలతో ఉన్నత స్థాయి అధిరోహించాలని,ఆ క్రమంలో తప్పుదారులు పట్టకుండా, తల్లిదండ్రులు నమ్మకాన్ని వమ్ముచేయకుండా జీవితంలో కష్టపడి సొంత కాళ్ళ పై నిలబడాలి అని అభిప్రాయం వ్యక్తం చేశారు. మహిళలు ఏ స్థాయి లో ఉన్న స్వ శక్తి తో ఎదగాలని , విద్యార్థినిలు భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. మహిళలు మరియు చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. మానవ అక్రమ రవాణాను నిర్మూలించడానికి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ను జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మహిళల పై పెరిగిపోతున్న నేరాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్, ఎంపిడిఓ, మహిళ కానిస్టేబుల్స్ ను జిల్లా ఎస్పీ గారు శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఉపన్యాస పోటీలో విజయం సాధించిన వారికి ఎస్పీ సన్మానించి బహుమతులు అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ ఛైర్మెన్ లావణ్య, ఎంపిడిఓ,ఎస్ బి ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రాజు, కోరుట్ల సీఐ ప్రవీణ్ కుమార్,సిసిఎస్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు , ఎస్.ఐ లు సతీష్, సుధీర్ రావు పాల్గొన్నారు.

## జనగామలో ఆరోగ్య మహిళ వైద్యశిబిరం ప్రారంభం

**జనగామ మార్చి 08 (ప్రజామంటలు):** జనగామ జిల్లా ఆస్పత్రి లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం ఆరోగ్య మహిళా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. మహిళలు ఆరోగ్యవంతులుగా ఉండేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని చేపడుతుందని అందులో భాగంగానే మహిళలకు సంబంధించి ఎనిమిది రకాల వైద్య పరీక్షలు ఇక్కడ చేయబడతాయని జిల్లాలోని మహిళలు ఈ వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు అన్ని రంగాల్లో సమాన గౌరవం దక్కుతుందని మహిళలు ఆరోగ్యంగా ఉండేందుకు ఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మాట్లాడుతూ.... మహిళలు ఆరోగ్యవంతులుగా ఉన్నప్పుడే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని ప్రతి మంగళవారం జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏలాంటి అనారోగ్య సమస్యలు ఉన్న ఈ వైద్య శిబిరం ద్వారా పరిష్కరించుకోవాలనీ, అనారోగ్య సమస్యలు లేకున్నా ముందస్తుగా వైద్య పరీక్షలు చేసుకుంటే బాగుంటుందని ఇందుకోసం ఒక డాక్టర్ , స్టాఫ్ నర్స్, ఇతర సిబ్బందిని ప్రత్యేకంగా శిక్షణకు పంపించామని సుమారు కోటి రూపాయలతో జిల్లా ఆసుపత్రిలో వైద్య పరీక్షల పరికరములు అందుబాటులో ఉన్నాయని తెలిపారు,జిల్లాలోని ప్రతి మహిళ ఈ



వైద్య పరీక్షల ద్వారా ఆరోగ్య మహిళగా ఉండాలని ఆయన కోరారు. అనంతరం ఆరోగ్య మహిళ వైద్య శిబిరం కరపత్రాలు వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ పి. సుగుణాకర్ రాజు, వైద్య సిబ్బంది, తదితులున్నారు.

## మహిళా ఆరోగ్యం, ఇంటికి సౌభాగ్యం

**కోరట్ల మార్చి 08 (ప్రజామంటలు):** మహిళా ఆరోగ్యం ఇంటికి సౌభాగ్యం అని కోరుట్ల ఆర్డీవో వినోద్ కుమార్ అన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా మండలంలోని అయిలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ఆర్డీవో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్యంగా ప్రభుత్వం అద్భుతమైన కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ప్రతి మంగళవారం అన్ని రకాల పరీక్షలను ప్రభుత్వం ఉచితంగా చేయనుందని, మహిళలు ఈ సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. అవసర మైనవారు వైద్యుల సలహా ప్రకారం మందులు వాడితే ఆరోగ్య తెలంగాణ సాధ్యమవుతుందని అన్నారు. క్యాన్సర్ వంటి ఖర్చుతో కూడిన నిర్ధారణ పరీక్షలు ఉచితంగా అందిస్తున్న క్రమంలో మహిళలు అన్ని పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ, జిల్లా రైతు బందు సమన్వయ సంఘం అధ్యక్షులు చీటీ వెంకట్రావు, జిల్లా సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, సర్పంచ్ పిడుగు



రాధ సందయ్య, ఎంపీడీఓ నీరజ, ప్రోగ్రామ్ ఆఫీసర్లు శ్రీనివాస్, మాణిక్ రెడ్డి, వార్డ్ మెంబర్లు, స్థానిక వైద్యులు సమీనా తబస్సుమ్, నాయకులు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సీఎస్పీ పాయింట్ సేవలను సద్వినియోగం చేసుకోండి

◆ **బ్యాంకు మేనేజర్ ఆశిష్ గోలే**

**చిగురుమామిడి మార్చి 08 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సౌజన్యంతో సీఎస్పీ పాయింటు అందే పూజ కు కేటాయించగా గ్రామ సర్పంచ్ అందే స్వరూప బ్యాంకు మేనేజర్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం బ్యాంక్ మేనేజర్ ఆశిష్ గోలే మాట్లాడుతూ.... ఈ సీఎస్పీ పాయింట్ ద్వారా ఖాతాదారులు రూ. 10,000 వరకు విత్ డ్రాలు, పింఛన్లు రైతుబంధు తదితర డబ్బులను ఎలాంటి కమిషన్ లేకుండా తీసుకోవచ్చు అన్నారు మహిళా సంఘ సభ్యులు ఇతరులు సైతం 30 వేల వరకు డిపాజిట్ చేయవచ్చు అన్నారు. ప్రతి ఒక్క నగదు విత్ డ్రాలు, జమలకు సైతం రిసిప్ట్ పొందాలని సూచించారు. ప్రతి ఇతర బ్యాంకుల అకౌంట్లనుండి సైతం ఆధార్ కార్డు ద్వారా డబ్బులు విత్ డ్రా చేసుకోవచ్చని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు మహిళకు సిఎస్పి పాయింట్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని మహిళా సంఘాలు మేనేజర్ ను అభినందించారు అనంతరం సర్పంచ్ స్వరూప ఎంపీటీసీ స్వప్న ఉపసర్పంచ్ తోట సతీష్, మేనేజర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిఎస్పి పాయింట్ మేనేజర్ లక్ష్మణ్, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ రమేష్, లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదే రఘునాథ్ రెడ్డి వార్డు సభ్యులు చింతపుల శ్యామల, మౌనిక, సిరాజ్, డాక్టర్ శ్రీను, డాక్టర్ రాజేందర్ ,కాంతాల శ్రీనివాస్ రెడ్డి, ఆకుల మొగిలి అందే సురేష్, సిఏలు రమాదేవి,



శోభ, లక్ష్మి, మహిళ సమైక్య అధ్యక్షురాలు బందెల మల్లవ్వ, రజని, అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు మహిళలు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

**కోరుట్ల విశ్వశాంతి హైస్కూల్లో మహిళా దినోత్సవ వేడుకలలో కరస్పండెంట్ బ్రహ్మన్నగారి శంకర్ శర్మ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను విద్యార్థిని, విద్యార్థులు సన్మానించారు.**



## మేర సంఘ భవనానికి 5 లక్షల నిధుల మంజూరుకు ఎమ్మెల్యే సంజయ్ హామీ.

**జగిత్యాల మార్చి 08 (ప్రజా మంటలు):** మేరు సేవా సంఘం అధ్యక్షులు మల్లేశం తో పాటు సంఘ సభ్యులు ఎమ్మెల్యే డా. సంజయ్ ను మర్యాద పూర్వకంగా కలిసి సంఘ భవన నిర్మాణ నిధుల కొరకు



వినతి పత్రం అందజేశారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి 5 లక్షల నిధులను మంజూరు చేస్తానని హామీ ఇవ్వడంతో వారు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేరు సేవా సంఘ పట్టణ అధ్యక్షులు మాడిశెట్టి మల్లేశం, ఉపాధ్యక్షులు రాగిళ్ళ నారాయణ, ప్రధాన కార్యదర్శి రాపర్తి గణేష్, సహాయ కార్యదర్శి రాపర్తి రమాదేవి – ప్రశాంత్, కోశాధికారి మ్యాథరి మహేష్, ముఖ్య సలహాదారులు గట్ల రాధాకృష్ణ, డైరెక్టర్ రామగిరి శ్రీనివాస్ (జైన), డైరెక్టర్ రాగిళ్ల నరేష్, డైరెక్టర్ పోల్కం గంగాభవాని, గంగాధర్, గట్ల ప్రతాప్, కొక్కు శ్రీనివాస్, కందుల కిరణ్, గట్ల శ్రీనివాస్ (జీఆర్) తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ

**జనగామ మార్చి 08 (ప్రజామంటలు):** అంతర్జాతీయ మహిళా సందర్భంగా పల్లా యూత్ రాష్ట్ర అధ్యక్షులు కొయ్యడ రవి అధ్వర్యంలో



పల్లా యూత్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ పి. సుగుణాకర్ రాజు సారథ్యంలో జనగామ జిల్లా దేవరుప్పుల, కొడకండ్ల కేజీబీవీ పాఠశాలలో బుధవారం ఆర్ఫన్, సెమి ఆర్ఫన్స్ చిల్డ్రన్స్ కు (అనాథ పిల్లలకు) పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొయ్యడ రవి మాట్లాడుతూ మహిళ శక్తి గొప్పదని, మహిళా చైతన్యం వల్ల మహిళా సాదికారత సాధ్యమౌతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లా యూత్ సభ్యులు కొండ ప్రవీణ్, ఎర్రవెల్లి బాబు, ఆసర్ల సుభాష్, ఎల్మకంటి సుమన్ పాల్గొన్నారు.

## కరుణాపురంలో మహిళా దినోత్సవ వేడుకలు

**కరుణాపురం మార్చి 08 (ప్రజామంటలు):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ధర్మసాగర్ మండలం కరుణాపురంలో సొసైటీ ఆఫ్ గెత్సేమనే సోషల్ సర్వీసు కరుణాపురం అధ్వర్యంలో



ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ మెంబర్లు పలువురు మాట్లాడుతూ... సమాజంలో మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పనులు చేస్తున్నారని అన్నారు. మగువ తెగువతో ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. ఆకాశంలో సగభాగమైన మహిళలు అలోచన, ఆచరణ, అభివృద్ధి రంగాల్లో సముచితమైన స్థానం ఉందని అన్నారు. మహిళలు అత్మనూన్యత భావానికి లోను కాకుండా ఆత్మ విశ్వాసంతో అడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరుణ్మయి, కరుణ, దివ్య,నిర్మల, హర్ష, రీమా పాల్గొన్నారు. కేక్ కట్ చేసి మహిళలకు పంచి పెట్టి సంబరాలు జరుపుకున్నారు.

# అవినీతి నేతలు జవాబు ఇవ్వాల్సిందే!

దేశంలో ఇప్పుడు అక్రమాలకు, అన్యాయాలకు పాల్పడు తున్నది కేవలం రాజకీయనేతలు మాత్రమే. వారే అవినీతిలో కూరుకుపోతున్నారు. అధికారం చేపట్టిన ఏడాదిలోనే రాజమందిరాలు నిర్మించుకోవడం, కోట్లు కూడబెట్టడం, అక్రమాలకు పాల్పడడం చూస్తున్నాం. ఇలా అక్రమ సంపాదనలో మునిగి తేలుతూ ఎన్నికల్లో డబ్బులు పెట్టి ఓట్లను కొల్లగొడుతూ అధికార దర్పం వెళ్లదీస్తున్నారు. ఒకరని చెప్పడానికి లేదు. అన్నీ ఒకే తాను ముక్కలు. అక్రమాలపై నిలదీస్తే ..ఎదరుదాడి చేయడం అలవాటు చేసుకున్నారు. మోడీ అక్రమాల గురించి ఆధారాలు ఉంటే నిలదీయాల్సిందే. బిజెపి నేతల అక్రమాలు ఉన్నా నిలదీయాల్సిందే. సోషల్ మీడియా ప్రస్తుతం చురుకుగా ఉంది. చీమ చిటుక్కుమన్నా..కోడై కూస్తోంది. ఈ క్రమంలో ఎవరి అక్రమాలను వేలెత్తి చూపినా..వాటి నుంచి బయటపడేందుకు విచారణలను ఎదర్కోవాలి. కడిగిన ముత్యంలా బయట పడాలి. అంతేగానీ ఇడి,సిబిఐ,ఐటిలను తిడుతూ..అధికార పార్టీ బిజెపిపై దండెత్తి తమ అక్రమాలను కప్పి పుచ్చుకోవడం కుదరదు. మొన్నటికి మొన్న కర్నాటకలో ఓ బిజెపి ఎమ్మెల్యే తనయుడు లక్షలు లంచంగా తీసుకుంటూ అడ్డంగా దొరికి పోయాడు. మీడియా ఏకి పారేసింది. బిజెపిని తూర్పారా బట్టింది. అలాగే ఎపి సిఎంగా ఉన్న జగన్ తన తండ్రి అధికారాన్ని అడ్డంగా పెట్టుకుని చేసిన అక్రమాలకు జైలులో ఉండివచ్చాడు. ఆ కేసులేమీ తొలగిపోలేదు. ఎప్పటికైనా విచారణ ఎదుర్కోవాల్సిందే. లాలూ ప్రసాద్ యాదవ్, తృణమూల్ మంత్రులు, ఆప్ నేతలు అంతా కూడా అక్రమ సంపాదలో దొరికిన వారే. లిక్కర్ స్కామ్‌లో ఇంకా నేరం రుజువు కాలేదు. అయితే ఆరోపణలు మాత్రమే వస్తున్నాయి. ఈ క్రమంలో ఎమ్మెల్సీ కవితను గతంలో ఓ మారు విచారించారు. మరోమారు విచారించేందుకు రంగం సిద్దం చేశారు. అయినంత మాత్రాన ఇడినో, సిబిఐనో విమర్శించడం తగదు. ఇలాంటి చర్యలతో బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సీఎం కేసీఆర్‌ను, బీఆర్ఎస్ పార్టీని లొంగ తీసుకోవడం కుదరదని బీజేపీ తెలుసుకోవాలంటూ కవిత చేసిన వ్యాఖ్యలు ఆమె హుందాతనాన్ని దెబ్బతీసేవిగా ఉన్నాయి. సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగాడు తూనే ఉంటామని ప్రకటించిన నేపథ్యంలో.. దానిని వదులుకోమని ఎవరూ చెప్పడం లేదు. దేశ అభ్యున్నతి కోసం గొంతెత్తుతాము. ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి తెలంగాణ ఎప్పటికీ తలవంచ బోదని ఢిల్లీలో ఉన్న అధికారకాంక్షపరులకు గుర్తుచేస్తున్నాను. ప్రజల హక్కుల కోసం ధైర్యంగా పోరాటం చేస్తాము అని కవిత చెప్పడంలో అర్థం లేదు. తనపై వచ్చిన కేసులను తెలంగాణతో ముడిపెట్టి..తెలంగాణ తలవంచబోదని చెప్పడంలో అహంకారం తప్ప అర్థం లేదు. తెలంగాణ యావత్తుకు



కవిత ప్రతినిధి ఏమీ కాదు. అందువల్ల తమాయించుకుని మాట్లాడాలి. తెలంగాణ తలవంచదు కనకనే పోరాటం చేసింది. అందుకే కేసులు ఎదుర్కోవడం వేరు..అధికార బిజెపిని నిలదీయడం వేరు. ఈ రెండు విషయాలు వేర్వేరని కవిత గుర్తించాలి. అవినీతి కేసులో విచారణ వేరు..రాజకీయ పోరాటం వేరు. నిజానికి ఉమెన్స్ డే రోజు కెసిఆర్ కూతురు, ఎమ్మెల్సీ కవితకు ఈడీ నోటీసులు రావడంపై రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇదే అంశంపై ఇప్పుడు సర్వత్రా చర్చలు సాగుతున్నాయి. ఏ ఇద్దరు కలిసినా ఇదే అంశంపై మాట్లాడు కుంటున్నారు. ఎందుకంటే లిక్కర్ స్కామ్ బయటకు వచ్చినప్పుడే కవిత అరెస్ట్ తప్పదన్న సంకేతాలు వచ్చాయి. ఈ క్రమంలో ఒకవేళ అరెస్ట్ చేస్తే పరిస్థితి ఏంటనేదానిపై ఇప్పుడు జనం చర్చించుకుంటున్నారు. అంతేకాదు.. బీఆర్ఎస్ నాయకులు కేంద్రప్రభుత్వంతో పాటు దర్యాప్తు సంస్థల తీరును తప్పుపడుతున్నారు. మోడీకి మూడిందని కొందరు అంటున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు తెలంగాణ ఆడబిడ్డ, ఎమ్మెల్సీ కవితకు నోటీసులు జారీ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని మంత్రులు మండిపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం తప్పిదాలను ప్రశ్నిస్తున్నందుకే ఎమ్మెల్సీ కవితను టార్గెట్ చేశారని అంటున్నారు. నిజానికి లిక్కర్ స్కామ్ విచారణకు ..విమర్శలకు పొంతన లేదు. ఈ విషయం మంత్రులు కూడా తెలుసుకోవాలి. కొంతమంది బిఆర్ఎస్ నేతలు మరోలా మాట్లాడుతున్నారు. ఈ కేసు నుంచి కవిత కడిగిన ముత్యంలా తిరిగి వస్తారని దీమా వ్యక్తం చేస్తున్నారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందంటూ మరికొందరు నాయకులు చెబుతున్నారు. నిజానికి కవిత తనకు ఎలాంటి సంబంధం లేదని..కడిగిన ముత్యంలా వస్తే తప్పులేదు. ఆమెకు జనం బ్రహ్మరథం పడతారు. నిజానికి ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసు తెలుగు రాష్ట్రాలనే కాదు.. యావత్ దేశాన్నే కదిలిస్తోంది. ఇదే కేసులో ఏపీకి చెందిన వైఎస్ఆర్ సీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుమారుడు రాఘవరెడ్డి ఇప్పటికే అరెస్ట్ అయ్యారు. దీంతో ఏపీలో కూడా దీనిపై చర్చ సాగుతోంది. వైసీఆర్ సీపీ సైతం ఆచితూచి స్పందిస్తోంది. ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్.. ఇప్పటి వరకు ఈ అంశంపై స్పందించనేలేదు. ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవిత పేరు తెరపైకి వచ్చిన దగ్గర నుంచి బీజేపీతో పాటు కాంగ్రెస్ విమర్శలు ఎక్కుపెడుతోంది. రేపోమాపో కవిత అరెస్ట్ తప్పదనే ప్రచారం జరిగింది. ఇదే అంశంపై బిఆర్ఎస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం కూడా కొనసాగు తోంది. లిక్కర్ స్కామ్ కేసులో తన పేరు రావడంతోనే కవితకు.. మహిళా రిజర్వేషన్ బిల్లు గుర్తుకు రావడం హాస్యాస్పదంగా ఉందంటూ సెటైర్లు వేస్తోంది. దీనికి బీఆర్ఎస్ గట్టిగానే కౌంటర్ ఇస్తోంది. ప్రస్తుతం మెజార్టీ సభ్యులు పార్లమెంటులో బీజేపీకి ఉన్నందున.. ఇదే సమయంలో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదిం చేలా చూడాలని మోడీ సర్కారుపై ఒత్తిడి తెస్తోంది. మహిళ రిజర్వేషన్లపై పోరాటం చేస్తే తప్పు లేదు. కవితను అంతా అభినంది స్తారు. కానీ లిక్కర్ స్కామ్‌లో వస్తున్న అరోపణలపై ఇప్పటి వరకు కవిత ఎక్కడా ఒక్కమాట కూడా మాట్లాడలేదు. తనకు సంబంధం లేదని చెప్పడం లేదు. దీనిపై న్యాయపోరాటంచేస్తామని గట్టిగా చెప్పలేక పోతున్నారు. నిప్పులేనిదే పొగరాదు. ఈ విషయం కవితకు తెలియంది కాదు. ఇప్పటికే ఈ కేసుల్లో అరెస్ట్ అయిన వారితో, విచారణను ఎదుర్కొంటున్న వారితో వివరాలను రాబట్టిన తరవాతన ఇడి కవితకు నోటీసులు ఇచ్చింది. ఇది గమనించి మాట్లాడాలి. ఎందుకంటే కవితను గతంలోనే ఓమారు ఇడి విచారించింది. ఆ విషయం మరిచపోరాదు.

---





## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## గున్నాలు..!

రాజయ్య, రాఘవమ్మ దంపతులకు ఒక్కగానొక్క కొడుకు సదానందం. తరువాత దాదాపు ఇరువది సంవత్సరాలకు కూతురు అరుణ పుట్టింది. అప్పుడు సదానందం డిగ్రీ చేస్తున్నాడు. కుటుంబంలో ఆనందానికి హద్దు లేకుండా పోయింది. సదానంద సంగతి సరేసరి. ఇన్నాళ్ళూ ఒంటరి వాడని గేలి చేసిన తన మిత్రులు ముందు.. తనకు తోడుగా ఒక చెల్లాయి ఉందని గర్వంగా చెప్పుకోసాగాడు.

కరుణించిన దేవునికే కన్ను కుట్టింది కాబోలు..! అరుణ ఐదవ తరగతిలో ఉండగా రాజయ్య ఉద్యోగ ధర్మంగా తనిఖీ చెయ్యడానికి వెళ్ళి దుండగుల చేతిలో అసువులు బాసాడు.జీవితం అన్నాక ఒడుదొడుకులు తప్పవు. శోక సముద్రంలో ఉన్న వారి కుటుంబానికి దేవుడు మళ్ళీ సాయం చేసాడు. కారుణ్య నియామకం కింద సదానందానికి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో గుమస్తా ఉద్యోగం వచ్చింది. అతని పని దొంగల నుండి స్వాధీనం చేసుకున్న సొమ్మును రిజిస్టర్లో నమోదు చేసుకొని ఒక ప్రత్యేక లాకర్లో దాచి పెట్టాలి. తనకు అనువైన ఉద్యోగ వచ్చిందని





సంబరపడుతూ.. కాస్త ఊపిరి పీల్చుకున్నాడు సదానందం. రాఘవమ్మ, అరుణను తన రెండు కళ్ళలా కాపాడుకోసాగాడు.

ఒకరోజు దొంగ సొమ్మును రిజిస్టర్లో నమోదు చేస్తూ, చాకచక్యంగా సి.సి. కెమెరాను మోసం చేసి ఒక జత గున్నాలు కొట్టేసాడు సదానందం. ఆ రోజు ఇంటికి వెళ్లేసరికి రాత్రి దాదాపు పదయ్యింది. భోజనం చేసాక రాఘవమ్మను పిలిచి.. "అమ్మా.. ఈ గున్నాలు చూడు.. ఎలా ఉన్నాయి" అంటూ అడిగాడు. "వచ్చే వారమే కదా! అరుణ పుట్టిన రోజు బహుమతిగా ఇస్తాను"

గున్నాలు చూస్తే చాలా ఖరీదు చేసేలా ఉన్నాయని.. "ఎందుకు బాబూ! దానికి ఇప్పుడే. నీ పెళ్ళికి డబ్బు కావాలి గదా.. అప్పటి వరకు వెసులుబాటు అయితే కొనుక్కోవచ్చు" అంది దీనంగా.

"అమ్మా.. నాన్న నిక్కచ్చిగా పని చేసి ఒక రూపాయి గూడా వెనుక వేసుకో లేదు. అందుకే మనకీ దుస్థితి. అలా పని చేసినందుకు ప్రభుత్వం ఏమైనా పారితోషికం ఇచ్చిందా!. మనకు న్యాయంగా రావాల్సిన డబ్బుల కోసం లంచం ఇవ్వక తప్ప లేదు. ఇప్పుడు నేను మంచి స్థానంలో ఉన్నాను. 'దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్క దిద్దుకోవాలి' అన్నట్టు ఇవి ఒక దొంగ సొమ్ములో నుండి కాజేసాను. అత్యంత రహస్యం. ఎక్కడా నోరు జారొద్దు. అరుణకు గూడా తెలియనివ్వొద్దు" అంటూ ఒక చిన్న మనీ పర్సులో పెట్టి, పెద్ద పెట్టెలో భద్రపర్చాడు.

"ఇంత అన్యాయమారా..! ఇక దొంగలకు మనకు తేడా ఏముంది?" అంటుంటే రాఘవమ్మ కళ్ళు చెమర్చాయి. " ఇదుగో అమ్మా.. ఇంకా ఎక్కువగా మాట్లాడకు. నేను ఏది చేసినా మన మంచి కోసమే.." అంటూ గద్దించాడు. ముఖం చిట్లించుకొని.. గది లోకి వడి, వడిగా వెళ్లి పడుకున్నాడు.

ఆ మరునాడు అరుణ బడి నుండి రాగానే తాను రాత్రి విన్న సంభాషణలను మననం చేసుకుంటూ పెద్ద పెట్టె తాళం తెరచింది. పర్సులో ఉన్న గున్నాలను తేరి పారగా చూసింది. గుర్తు పట్టి నివ్వెర పోయింది. చిన్న కాగితంలో నాలుగు ముక్కలు రాసి పర్సులో పెట్టింది. దాన్ని యథాస్థానంలో సర్ది పెట్టెకు తాళం వేస్తూ.."అమ్మా" అని పిలిచింది. ఇదంతా గమనిస్తూ అరుణ వెనుకాలే నిల్చున్న రాఘవమ్మ ఏమిటన్నట్టు చూసింది.

"అమ్మా..! ఈ గున్నాలు నా స్నేహితురాలు పద్మవి. పోయిన వారం వాళ్లింట్లో దొంగలు పడి నగలన్నీ దోచుకొని వెళ్లారట. పాపం! పద్మ రోజూ ఏడుస్తోంది. ఈ గున్నాల మీద తన పేరు గూడా ఉంది చూడు" అంటూ చూపించింది. " పద్మ వాళ్ళ నాన్నకు బదిలీ అయ్యింది. ఈ రాత్రికి బయలుదేరి వెళ్తారట. నేను వెళ్లి గున్నాలు పద్మకు ఇచ్చి వస్తాను" అంటూ రాఘవమ్మ గడుమ పట్టుకుని బతిమాలింది.

రాఘవమ్మ మనసు కరిగి పోయింది. మరో ప్రక్క తన భర్త గుణాలు అరుణకు వచ్చాయని పొంగి పోయింది. 'ఇచ్చిరావమ్మా..' అన్నట్టు అరుణను తన హృదయానికి హత్తుకుంది. అరుణ గున్నాలతో బయటకు పరుగు అందుకుంది. ఈ విషయం సదానందంకు చెప్పొద్దని మనసులో అనుకుంది రాఘవమ్మ.

ఆరోజు ఆదివారం అరుణ పుట్టిన రోజు. సాయంత్రం ఇల్లంతా అరుణ స్నేహితులతో.. రాఘవమ్మ బంధు మిత్రులతో సందడిగా ఉంది. సదానందం బహుమతి కోసం పెట్టె తెరిచాడు. పర్సులో గున్నాల బదులు కాగితం ఉండడం విస్తు పోయాడు. ఏదో రాసి ఉందని చూశాడు.

'అన్నయ్యా.. అరుణ దొంగ సదానందం చెల్లెలు అని ఎవరన్నా అంటే నేను చచ్చి పోతాను. సదానందం దొర చెల్లెలు అంటే పొంగి పోతాను' అని చదువగానే అప్రయత్నంగా సదానందం కళ్ళల్లో నీళ్ళు నిండుకున్నాయి. కర్చీఫ్ తో కళ్ళు ఒత్తుకుంటూ బయటకు వచ్చాడు.

అరుణ అందరి ముందు కేక్ కట్ చేసింది. 'హ్యాపీ బర్త్ డే' అంటూ హాలంతా మారు మ్రోగింది.

సదానందం గొంతు సవరించుకుని.. "ఈ సదానందం దొర చెల్లెలికి పుట్టినరోజు కానుకగా .." అంటూ ఆ రోజు ఉదయమే తన కోసం కొనుక్కున్న బంగారు వర్ణంతో పూత పూసిన కలం బహుమతిగా ఇచ్చాడు. హాలంతా చప్పట్లతో మారుమ్రోగి పోయింది.

– చెన్నూరి సుదర్శన్,
94405 58748

---

# అభినవ ఆంధ్రభోజుడు బెజవాడ గోపాల్ రెడ్డి

## మార్చి 9...బెజవాడ వర్ధంతి

డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి గురించి ఈ తరం వారికి అంతగా తెలియక పోవచ్చు. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి. పరిపాలనలో, సాహిత్యంలో సాధికారిక సాధించి "అభినవ ఆంధ్ర భోజుడు"గా గుర్తింపు పొందారు. తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు, గాంధేయవాది, సాహితీవేత్త .బెజవాడ గోపాలరెడ్డి సౌమ్యుడు, వివాద రహితుడైన రాజకీయవేత్త. రాష్ట్ర మంత్రిగా, ఉప ముఖ్య మంత్రిగా, ముఖ్య మంత్రిగా, నెహ్రూ మంత్రివర్గ సభ్యులుగా, రాజ్యసభ సభ్యులుగా,



గవర్నర్‌గా సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఆయన్ను ఎవరూ వేలెత్తి చూపిన దాఖలాలు లేవంటే అతిశయోక్తి కాదేమో.

11భాషలలో ప్రావీణ్యం సంపాదించిన అనన్య సామాన్యుడు. స్వాతంత్ర్య సమర యోధుడు, బహుభాషావేత్త, ఆంధ్ర రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రి, డా.బెజవాడ గోపాలరెడ్డి (ఆగష్టు 7, 1907 – మార్చి 9, 1997). పదకొండు భాషల్లో పండితుడైన గోపాలరెడ్డి అనేక రచనలు కూడా చేసారు. పరిపాలనా దక్షుడుగా, కేంద్ర, రాష్ట్రాల్లో మంత్రిపదవులు, ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిత్వమే కాక, ఉత్తర ప్రదేశ్ గవర్నరుగా, రాజ్యసభ సభ్యుడు (1958–1962) గా కూడా పనిచేసారు.

1907 ఆగస్టు 7న నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డి పాలెంలో ఓ భూస్వామ్య కుటుంబంలో జన్మించారు. స్వంత ఊరిలోనే కళాశాల చదువు పూర్తి చేసి బందరు జాతీయ కళాశాలలో చేరారు. శాంతి నికేతన్ లో 1924–27 సం.లలో రవీంద్ర కవీంద్రుని శాంతినికేతన్ లో విద్యాభ్యాసం చేశారు. ఒక వైపు జాతీయోద్యమం మరోవైపు సాహిత్య పిపాస గోపాలరెడ్డి జీవనంలో పెనవేసు కొన్నాయి. 1927లో శాంతినికేతన్ లోని విశ్వభారతి విశ్వ విద్యాలయంలో స్నాతకోత్తర విద్యను పూర్తి చేసాడు. రవీంద్రుని గీతాంజలిని తెనిగించిన సాహితీవేత్త. రవీంద్రనాథ్ ఠాగూర్ ను గోపాలరెడ్డి గురుతుల్యులు, దైవ సమానులుగా భావించే వారు. తమ జీవితంలో ప్రతిమెట్టును విశ్వకవి ఆశీస్సులతోనే అధిరోహించానని గర్వంగా చెప్పుకునేవారు.

గాంధీజీ ఉపన్యాసాలతో ఉత్తేజితులైన గోపాలరెడ్డి ప్రాథమిక విద్యను మధ్యలోనే ఆపి, స్వాతంత్ర్యోద్యమంలో పాల్గన్నారు. అనేక మార్లు నిర్బంధానికి గురై జైలుశిక్షను అనుభవించారు. 1931లో అతి పిన్న వయసులో ఏఐసీసీ సభ్యులుగా, 1937లో రాజాజీ నేతఅత్వంలో ఉమ్మడి మదరాసు రాష్ట్రంలో ముప్పయి ఏళ్లు నిండక ముందే మంత్రి అయ్యారు. అప్పటికింకా ఆయన అవివాహితుడు. రవీంద్రనాథ్ ఠాగూర్ జన్మదినం నాడే బ్రహ్మ సమాజ పద్ధతిలో లక్ష్మీ కాంతమ్మను ఆయన వివాహం చేసుకున్నారు.

స్వాతంత్ర్యానంతరం టంగుటూరి ప్రకాశం పంతులు మంత్రివర్గంలో 1953 అక్టోబర్ 1నుండి 54 నవంబర్ 15వరకు ఆర్థిక మంత్రిగా, 1955 మార్చి 28 నుండి 56 నవంబర్ 1వరకు ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, 1956లో ఆంధ్రప్రదేశ్ అవతరించాక నీలం సంజీవరెడ్డి మంత్రివర్గంలో ఆర్థికమంత్రిగా, హెూంమంత్రిగా, ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన గోపాలరెడ్డి జాతీయ స్థాయిలో నెహ్రూ ఆహ్వానంపై,1962- 64లో జవహర్ లాల్ మంత్రి వర్గంలో సమాచార ప్రసార మంత్రిగా వ్యవహరించారు. విశాఖ పట్టణ కేంద్రం (1963 ఆగష్టు 4), కడప కేంద్రం (1963 జూన్ 17) ఆకాశవాణి కేంద్రాల ప్రారంభోత్సవాలు అయన చేతిమీదుగా జరిగాయి. పాలనలో నిర్మొహ మాటంగా వ్యవహరించే వారు. ప్రజోపయోగం కాని సిఫార్సులను తిరస్కరించే నేతగా ఆయన పేరెన్నిక గన్నారు. ఉత్తర ప్రదేశ్ గవర్నర్‌గా 01-05-1967 నుండి 30-06-1972 వరకు ఐదు సంవత్సరాలు పూర్తి చేసిన గోపాలరెడ్డి, తదనంతరం క్రియాశీల రాజకీయాలకు దూరమయ్యారు.

బెంగాలీ, హిందీ, ఒరియా, గుజరాతీ మొదలైన ఆంగ్లంతో సహా పదకొండు భారతీయ భాషలలో ప్రావీణ్యం ఉన్న గోపాలరెడ్డి సాహితీ ప్రియులు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, తెలుగు భాషా సమితి అధ్యక్షులుగా ఎనలేని సేవలందించారు. రవీంద్రుని రచనలు అనేకం ఆంధ్రీకరించారు. గోపాలరెడ్డి కవిత్వంలో రంగు, రుచి, వాసన అన్నీ ఆయన అనుభవాల సారమే. జీవిత అవసాన దశలోనూ, పండిన వయసున సైతం నిద్రాణమైన జాతిని మేల్కల్పడానికే అయన కలం పట్టారు. వెలుగులు పంచారు. తుది శ్వాస వదిలే వరకూ సాహితీ లోకంలో క్రియాశీలంగా ఉన్నారు. నాలుగు విశ్వ విద్యాలయాలు ఆయనను గౌరవ డాక్టరేట్‌లతో సత్కరించాయి. "సాహిత్య బంధువు", "అభినవ భోజుడు" వంటి అనేక బిరుదులు ఆయనను వరించాయి.

1946 నుండి తెలుగు భాషా సమితి అధ్యక్షులుగా వ్యవహరించారు. 1957 నుండి 82 వరకు ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీకి అధ్యక్షులుగా 25 సం.లు పని చేశారు. 1978 నుండి కేంద్ర సాహిత్య అకాడమీ కార్యనిర్వాహక సభ్యులు. 1963 నుండి 71వరకు ఎనిమిదేళ్ళు జ్ఞానపీఠ సారథ్య బాధ్యతల్ని నిర్వహించారు. గోపాలరెడ్డి బహుభాషా కోవిదులు, సాహితీ ప్రియులు. గురువుగా భావిం చిన టాగోర్ రచనలను ఆంధ్రీకరించారు. వానచినుకులు, ఊర్వశి, నైవేద్యం ఆమె, గులాబీ రేకలు, హంసతూలిక వంటివి ఆయనకు పేరు తెచ్చి పెట్టాయి. నాలుగు విశ్వ విద్యాలయాలు ఆయనను గౌరవ డాక్టరేట్ సత్కరించాయి.

అభినవ భోజుడనే బిరుదు పొందిన బెజవాడ గోపాలరెడ్డి 1997 మార్చి 9న తన 88వ ఏట కన్ను మూశారు.



-ఆర్కె సంగనభట్ల
9440595494

---

# మహిళలపై అత్యాచారాలకు అడ్డుకట్ట ఏదీ?

అంతర్జాతీయ మహిళా దినోత్సవాలను ఏటా జరుపుకుంటున్నా..వారి గురించి ఘనంగా చెప్పుకుంటున్నా దేశ వ్యాప్తంగా మహిళలు, పిల్లలపై అత్యాచారాలు, హింస బాగా పెరిగాయి. ప్రతిరోజూ దేశంలో ఏదో ఒక మూల మహిళలపై అత్యాచారం, హింస, యాసిడ్ దాడులు, హత్యలు జరుగుతున్నాయి. ఇండ్ల దగ్గర నుంచి వసతి గృహాల వరకు ఆడపిల్లలను లైంగిక అవసరాలకు వాడుకొనే వికృత స్థితి వ్యాపించింది. అత్యాచారం, అక్రమ రవాణా, హత్యలు సాధారణ విషయాలైపోతున్నాయి. దేశంలో నెలకొన్న పరిస్థితులు మహిళలు, పిల్లల జీవితాలకు భద్రత లేకుండా చేస్తున్నాయి. దేశంలో మహిళలు, బాలికలు ముఖ్యంగా దళిత బాలికలపై అత్యాచారాలు రోజురోజుకు పెరుగుతున్నాయి.వీటిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. పని ప్రదేశాల్లో శ్రామిక మహిళలు వివక్ష, వేధింపులకు గురవుతున్నారు. మహిళలకు సమాన హక్కులు, శ్రమకు గుర్తింపు, సమాన వేతనాలు, సమాన హక్కుల కోసం, మహిళలపై అత్యాచారాలు, హింసను అరికట్టడం, నేరస్థులకు కఠిన శిక్షలు అమలు చేయడంలో విఫలమైనందకు పాలకులు సిగ్గు పడాలి. మహిళలపై హింసకు పాల్పడ్డవారిని శిక్షించటానికి బదులు, ఇటువంటి ఆంక్షలతో మహిళలకే శిక్ష విధిస్తున్నారు. బేటీపడావో,..బేటీ బచావో నినాదాం వినడానికే పరిమితం అయ్యింది. మహిళా సాధికారత గురించి చెప్పడమే తప్ప అవకాశాలు రావడం లేదు.పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నిరోధక చట్టం వచ్చి ఐదేండ్లు దాటిపోయినా కనీసం ప్రభుత్వ రంగంలోనైనా ఈ చట్టం సరిగ్గా అమలు కాకపోవటం అన్యాయం. ఒకప్పుడు మహిళ అంటే వంటింటికే పరిమితమన్న భావన అందరిలోనూ ఉండేది. కానీ నేడు ఎందులోనూ తీసిపోమంటూ మహిళామణులు ముందుకు దూసుకెళ్తు న్నారు. పలురంగాల్లో ప్రతిభను కనబరుస్తూ అద్భుతాలు సృష్టిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు రాజకీయాల్లో రాణిస్తూ ప్రజాస్వామ్యానికి ప్రాణం పోస్తున్నారు. అయినా చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు తదితర సమస్యలకు పరిష్కారం కరువైంది. ఇంటి పని, వంట పని, గృహ నిర్వహణ, పెద్దల, పిల్లల, సంరక్షణ, నీళ్ళు, వంట చెరుకు తీసుకురావటం మొదలైన పనులతో మహిళలు రోజు మొత్తం శ్రమిస్తున్నారు. భారతదేశంలో మహిళలు తమ ఇల్లు, పిల్లలు, పెద్దల కోసం చేస్తున్న జీతభత్యంలేని శ్రమ విలువ కట్టలేం. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని రైతు, వ్యవసాయ, గ్రామీణ కార్మికకుటుంబాల్లోని స్త్రీలు వీటితో పాటు పశువుల పెంపకం, వ్యవసాయ పనులు కూడా చేస్తారు. మంచినీరు, వంటచెరకు, పిల్లలు, వృద్ధుల సంరక్షణా కేంద్రాలు, ఆరోగ్య వసతులు అందుబాటులో





లేకపోవడంతో ఈ మొత్తం బాధ్యత, పనులు ఆడవారి మీదే పడుతున్నాయి. ఇన్ని బాధ్యతలు మోస్తున్నా వారిని మనం పనివస్తువుగా చూడడం సిగ్గుచేటు. రావటంతో వారి సమయం, శక్తి మొత్తం ఈ వేతనం లేని శ్రమకే వెచ్చిస్తున్నారు. ఇటువంటి వేతనంలేని సంరక్షణ పనుల కోసం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు రోజులో 5 గంటలకుపైగా వెచ్చిస్తున్నారు. వీటన్నిటితో పాటు పని ప్రదేశాలలో శ్రామిక మహిళలు వేతనాలు, సర్వీసు కండీషన్లు, గౌరవం, పదోన్నతుల విషయంలో తీవ్ర వివక్షకు, అవమానాలకు గురవుతున్నారు. పని భారం కారణంగా అత్యధిక మంది మహిళలు తప్పనిసరి పరిస్థితుల్లో ఉద్యోగాలు వదిలేస్తున్నారు. మన దేశంలో సగం మంది మహిళలలో అత్యధిక మంది సంరక్షణ, సేవ పనులు చేస్తున్నారు. ఆరోగ్య సంరక్షణ, అనుబంధ పౌష్టికాహారాన్ని అందించే అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులు మొదలైన స్కీమ్ వర్కర్లను ప్రభుత్వం కార్మికులుగా గుర్తించటం లేదు. ఇక అత్యాచార దోషులను శిక్షించడానికి బదులు దోషులతో మననేతలు అంటకాగు తున్నారు. చివరికి 3,4 ఏండ్ల పసిపిల్లలను కూడా వదలటంలేదు. ఆడవారు ఏ రకమైన బట్టలు ధరించాలి, ఎవరితో మాట్లాడాలి, ఎక్కడికి వెళ్లాలి అనే విషయాలపై ఆంక్షలు విధిస్తున్నారు.

---

# అదుపు తప్పుతున్న నిత్యావసర ధరలు

దేశంలో ప్రభుత్వాలు అచేతనంగా ఉన్నాయా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. ఈ దేశంలో ఏం జరిగినా పట్టించుకోని రీతిలో కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు వ్యవహరిస్తు న్నాయి. ప్రధానంగా నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నా..ఎక్కడ లోపం ఉందో గుర్తించడం లేదు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు రావు. మార్కెట్లో మాత్రం విపరీతంగా ధరలు పెట్టాల్సి వస్తోంది. ఉల్లిపాయలకు గిట్టుబాటు ధరలు రావడం లేదని రైతులు ఆందోళన చేస్తున్నారు. దిగుమతుల కారణంగానే ఇలా జరుగుతోందని మహారాష్ట్రలో రైతులు ఆందోళనలకు దిగారు. ఇక ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మిర్చికి గిట్టుబాటు ధరలు రావడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. గుంటూరు తదితర జిల్లాల్లో ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. పసుపు ధరలు గిట్టుబాటు కావడం లేదని నిజామాబాద్ తదితర జిల్లాల్లో రైతులు ఆందోళన చేస్తున్నారు. ఉల్లిపాయలకు గగిట్టుబాటు ధరలు లేవని కర్నూలు జిల్లాలో ఆందోళనలు చేస్తూనే ఉంటారు. పండిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి, దేశానికి అసవరమైన ఉత్పత్తులను పెంచే ప్రయత్నాలు చేయడం లేదు. వరి విపరీతంగా సాగవుతున్నా బియ్యం ధరలు తగ్గడం లేదు. గిట్టుబాటు ధరలు లేవని రైతులు అంటుంటే మార్కెట్లో మాత్రం ధరలు విపరీతంగా పెరిగి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. లోపం ఎక్కడో పాలకులు గుర్తించడం లేదు. ప్రజలకు నిత్యావసరాలను తక్కువ ధరలకు అందించే ఏర్పాట్లు చేయడం లేదు. మన వ్యవసాయ భూములను మన ప్రజలకు అవసరమైన పంటలు పండించేలా మార్చడం లేదు. దేశానికి సమగ్ర వ్యవసాయ విధానం లేకపోవడం వల్లనే ఇలాంటి దుష్ఫలితాలు ఎదుర్కోవాల్సి వస్తోంది. గ్యాస్ దరలను పెంచి వంటింట్లో అమ్మకు సెగ పెట్టారు. నిత్యావ సర ధరలు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు సకాలంలో విత్తనాలు, యూరియా అందడం లేదు. పండించి న పంటలకు గిట్టుబాటు ధరలు లేవు. మన నేలలు నూనెగింజలకు అనుకూలంగా ఉన్నా నువ్వులు, వేరుశనగ, కుసుమ, పొద్దు తిరుగుడు పంటలను ప్రోత్సహించడం లేదు. వీటిని



ప్రోత్సహించి రైతులకు చేదోడువాదోడుగా ఉండాల్సన ప్రభుత్వాలకు ప్రణాళిక లేకుండా పోయింది. అదే పనిగా దిగుమతుల మీద ఆధారపడడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. కృత్రిమ కొరత సృష్టించి అందినకాడికి దండుకుంటున్నారు వ్యాపారులు. నిత్యావసరాల ధరలు అమాంతం పెరిగిపోవటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాలను సీరియస్‌గా తీసుకోవాలి. ప్రజలను దోచుకుంటున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

# దొంగే దొంగ అన్నట్లుగా కవిత తీరు

### మండిపడ్డ దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు

మెదక్,మార్చి8(ప్రజామంటలు): ఎమ్మెల్సీ కవిత పై దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు విమర్శలు గుప్పించారు. దొంగే దొంగ దొంగ అన్నట్లుంది ఎమ్మెల్సీ కవిత తీరని రఘునందన్ రావు విమర్శించారు. మహిళా హక్కుల కోసం, మహిళా మంత్రి పదవుల కోసం మాట్లాడని తమ చెల్లెలె కవిత అని వ్యంగ్యంగా మాట్లాడారు. ఈరోజు ఈడీ నోటీసులు ఇవ్వడంతో ఢిల్లీలో ధర్నా చేస్తున్నందుకే నోటీసుల ఇచ్చారని సింపతి కోసం జిమ్మిక్కులు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ మహిళలు కవిత చేస్తున్నటువంటి తప్పులని అర్థం



చేసుకున్నారు కాబట్టి సానుభూతి లేదన్నారు. మెదక్ పట్టణంలోని భారత్ ఫంక్షన్ హాల్‌లో తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తీసుకొన్న నోటీసులకు ముందుగా సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కవితకు ఇచ్చిన ఈడీ నోటీసులకు తెలంగాణ పౌర సమాజానికి సంబంధం లేదన్నారు. అలాగే ఇది బీఆర్ఎస్ పార్టీకి సంబంధం లేనటు వంటి అంశమని చెప్పారు. బీఆర్ఎస్ అధ్యక్షునికి చెప్పి కవిత ఈ వ్యాపారం చేసింది అనుకోవడం లేదన్నారు. ఎమ్మెల్సీ కవిత తన వ్యక్తిగతంగా చేసుకున్న వ్యాపారనీ పై ట్వీట్ చేయడం బాధాకరమన్నారు.

# మహిళలు లేని సమాజాన్ని ఊహించలేం

### సమాజ నిర్మాణంలో మగువలే కీలకం

### మహిళా దినోత్సవ వేడుకల్లో మంత్రి సత్యవతి

హన్మకొండ,మార్చి8(ప్రజామంటలు): సమాజ నిర్మాణంలో మహిళ పాత్ర ఎనలేని దని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. హన్మకొండలోని కేయు ఆడిటోరియంలో మహిళా దినోత్సవ సంబరాల్లో ఆమె పాల్గొన్నారు. మహిళలు డాక్టర్ ప్రీతిలాగా ఆత్మహత్యలు చేసుకోవద్దని.. ఆత్మస్థైర్యాన్ని పెంపొందించు కోవాలని మంత్రి సూచించారు గతంలో మహిళల సేవలకు అంతగా గుర్తింపు



ఇవ్వ లేదు.. కానీ ఇప్పుడు మేము అందరి సేవలను గుర్తించి అవార్డులు ఇస్తున్నామన్నారు. కేసీఆర్ మహిళా సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. ఈరోజు నుంచే 'ఆరోగ్య మహిళ' అనే కార్యక్రమానికి కొత్తగా శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. ఈ పథకంలో భాగంగా 1200 పీహెచ్ సీలలో మహిళలకు అన్ని రకాల పరీక్షలు ఉచితంగా చేస్తామని.. అక్కడ అందుబాటులో లేని టెస్టులు హైదరాబాద్ లో అయినా చేయించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు. అందరికి న్యూట్రిషన్ కిట్లు అందిస్తాం.. ఈ మేరకు సీఎం కేసీఆర్ బ్జడెట్ లో 250 కోట్లు కేటాయించారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో మాతా, శిశు మరణాలు తగ్గించ డానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాల్య వివాహాలు నియంత్రించ డంతో పాటు బాలికలకు ఉన్నత విద్యను అందించేందుకు గురుకులాలు ఏర్పాటు చేశామని అన్నారు. కేయూలో బాయ్స్, గర్ల్స్ కోసం ప్రత్యేక హాస్టళ్లకు 20 కోట్లు మంజూరు చేశామని,, వచ్చే ఏడాది మహిళా దినోత్సవానికల్లా భవన నిర్మాణాల పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# కవిత ప్రమేయం మహిళలకు అవమానం: పొన్నం

హైదరాబాద్,మార్చి 8 (ప్రజామంటలు): లిక్కర్ స్కామ్ లో కవిత ప్రమేయం ఉండటం మహిళలకే అవమానమని టీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం ప్రభాకర్ అన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాంల్ కవితకు ఈడీ నోటీసులివ్వడంపై కాంగ్రెస్ నేత స్పందించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కవిత మంటగలిపారని విమర్శించారు. డబ్బులకు ఆశపడి మహిళలు చేయరాని లిక్కర్ వ్యాపారంలో



కవిత భాగమయ్యారని ఆరోపించారు. బీఆర్ఎస్ వ్యతిరేక ఓటు కాంగ్రెస్ పార్టీకి పడకుండా బీజేపీ, బీఆర్ఎస్ కుట్ర చేస్తున్నాయని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ అన్నారు. కవితను విచారణ పేరుతో ఈడీ ఢిల్లికి పిలవడం అంతా వ్యూహమేనని అన్నారు. కాంగ్రెస్ ఓటు బ్యాంకును దెబ్బతీసే కుట్ర దాగివుందన్నారు.

# మహిళలు శక్తివంతంగా ఎదగాలన్నదే ఆశ

- సొంత తండ్రే లైంగికంగా వేధించాడు
- ఈ విషయం చెప్పకోవడానికి సిగ్గుపడడం లేదు
- నటి, మహిళా కమిషన్ మెంబర్ ఖుష్బూ వ్యాఖ్య

చెన్నై,మార్చి8(ప్రజామంటలు): సొంత తండ్రే తనను లైంగికంగా వేధించారని బయటి ప్రపంచానికి చెప్పినందుకు తానేమి సిగ్గ పడటం లేదని నటి, జాతీయ మహిళా కమిషన్ సభ్య రాలు ఖుష్బూ సుందర్ చెప్పారు. తాను ఎదుర్కొన్న సంఘటన గురించి మాత్రమే చెప్పానంటూ తన వ్యాఖ్యలను సమర్థించుకున్నారు. 'నాకు జరిగిన అన్యాయాన్ని ధైర్యంగా అందరికి తెలియజేశాను. అందులో ఆశ్చర్యపోవడానికి ఏమీ లేదు. ఈ విషయాన్ని చెప్పినందుకు సిగ్గుపడటం లేదు. నాకు జరిగిన దారుణాన్ని చెప్పడానికి ఇంత సమయం తీసుకున్నాను. ప్రతి మహిళ తమకు ఎదురైన వేధింపులను వెల్లడించి.. ధైర్యంగా ముందుకు సాగాలి. మిమ్మల్ని కించపరిచే వాటిని ప్రోత్సహించకుండా ధైర్యంగా ముందుకు అడుగు వేయాలని ఖుష్బూ చెప్పుకొచ్చారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకల్లో భాగంగా ఝూర్ఖండ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఖుష్బూ మాట్లాడారు. మా నాన్న వల్ల అమ్మ జీవితాంతం ఇబ్బందులు ఎదుర్కొంది. అమ్మను, నన్ను కొట్టేవాడు. నాకు 8 ఏళ్లప్పుడే లైంగికంగా వేధించాడు. 15 ఏళ్ల వయస్సులో ఆయన్ను ఎదురించే ధైర్యం వచ్చింది. ఆపైన ఉన్నవన్నీ తీసేసుకుని మమ్మల్ని వదిలి వెళ్లిపోయాడని చెప్పారు. తన తండ్రి వల్ల లైంగిక వేధింపులు ఎదుర్కొన్నానంటూ ఇటీవల సినీ నటి ఖుష్బూ సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఆ వ్యాఖ్యలపై తాజాగా ఆమె స్పందించారు. తనకు జరిగిన అన్యాయాన్ని ప్రపంచానికి చెప్పినందుకు ఏమాత్రం సిగ్గుపడటం లేదన్నారు. నాకు జరిగిన అన్యాయాన్ని ధైర్యం చేసి నిజాయతీగా అందరికీ తెలిసేలా చేశాను. ఇందులో ఆశ్చర్య పోవడానికి ఏమీ లేదు. అలాగే ఆ విషయాన్ని చెప్పినందుకు నేనేమీ సిగ్గ పడటం లేదు. నాపై దారుణానికి పాల్పడిన వ్యక్తి సిగ్గుపడాలి. అలాగే మహిళ లందరూ ధైర్యంగా ముందుకు అడుగు వేయాలి.

# కేసులతో బిఆర్ఎస్‌ను అడ్డుకోలేరు..!

### జాతీయ స్థాయిలో మోడీని ఢీకొంటాం

### కవితకు నోటీసులు ఇవ్వడం దారుణం

### మంత్రి నిరంజన్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్,మార్చి 8: బీఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఎదుర్కోలేకనే ఎమ్మెల్సీ కవితపై కక్షపూరిత కేసులు నమోదు చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. కేసులతో వేధించి ఏదో సాధిస్తామనుకోవడం అత్యాశ అని పేర్కొన్నారు. కేసీఆర్ అబ్ కీ బార్ .. కిసాన్ సర్కార్ నినాదం దేశ రాజకీయాల్లోకి కొత్త ఆలోచనలను రగిలిస్తున్నది. పోరాటం తెలంగాణ రక్తంలోనే ఉంది.. అది ఈ నేల మాకు వారసత్వంగా ఇచ్చిందని మంత్రి తెలిపారు.ఎమ్మెల్సీ కవితకు ఈడీ నోటీసులు నేపథ్యంలో బీజేపీ తీరుపై మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈడీ నోటీసు విద్వేషపూరిత రాజకీయాలకు పరాకాష్ట అని పేర్కొన్నారు. దర్యాప్తు సంస్థలను బీజేపీ భ్రష్టు పట్టించి, వాటి విశ్వసనీయతను దెబ్బతీసిందని మండిపడ్డారు. ఈడీ, సీబీఐ, ఐటీ నోటీసులు, కేసులు అంటే ప్రజలు నవ్వుకునే పరిస్థితి వచ్చిందన్నారు.దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసిన అదానీ గురించి కేంద్రం ఎందుకు నోరు మెదపదు? అని మంత్రి నిలదీశారు. ఈడీ, సీబీఐ, ఐటీలు ఎందుకు దర్యాప్తు చేయవు..? మధ్యప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రలలో ఎమ్మెల్యేలను కొని అక్రమంగా ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన బీజేపీ తీరు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసింది నిజం కాదా..? కేంద్రాన్ని నిలదీస్తున్న వారిపై కేసులు పెడుతున్నారు.. దారికి వచ్చిన వారిపై దయ చూపిస్తున్నారు. ఇటీవల మేఘాలయ ఎన్నికలలో మోదీ, అమిత్ షా అక్కడి ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా మీద తీవ్ర అవినీతి ఆరోపణలు చేయలేదా? ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే బీజేపీ అదే సంగ్మాకు మద్దతు ఇచ్చి ప్రభుత్వంలో చేరింది నిజం కాదా? అదే సంగ్మా ముఖ్యమంత్రి పదవీ ప్రమాణ స్వీకారానికి ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మలు హాజరు కావడం బీజేపీ ద్వంద నీతికి అద్దం పట్టలేదా? అని నిరంజన్ రెడ్డి నిలదీశారు.దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తూ దేశ రాజకీయాలను, వ్యవస్థను నాశనం చేస్తున్నారు అని మంత్రి కోపోద్రిక్తులయ్యారు. భారత ప్రజాస్వామిక వ్యవస్థను దిగజార్చడం గర్హనీయం.

# కేంద్ర జేబు సంస్థలుగా దర్యాప్తు సంస్థలు

### కవితకు నోటీసులపై మండిపడ్డ మంత్రి ఇంద్రకరణ్

నిర్మల్,మార్చి8(ప్రజామంటలు): ఈడీ, సీబీఐ, ఐటీ వంటి దర్యాప్తు సంస్థలు కేంద్రం చేతిలో కీలుబొమ్మలుగా మారాయని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ కవితకు నోటీసులపై మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి స్పందించారు. నిర్మల్లో ఆయన మీడియాతో మాట్లాడారు.

కేంద్ర సంస్థల్ని బీజేపీ కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని, వాటిని ఉపయోగించి ప్రతిపక్షాలను భయభ్రాంతు లకు గురి చేస్తోందని మండిపడ్డారు. విపక్షాలను నిలువరించేం దుకు, నాయకులను బ్లాక్ మెయిల్ చేసేందుకు కేంద్ర వ్యవస్థలైన సీబీఐ, ఈడీ, ఐటీలను బీజేపీ వాడుకుంటోందని ద్వజమెత్తారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు కోరుతూ ఈ నెల 10వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఎమ్మెల్సీ కవిత దీక్ష చేయాలని నిర్ణయించారని, ఈ నేపథ్యంలోనే నోటీసులు జారీ చేయడం బీజేపీ కక్షసాధింపు రాజకీయాలకు ఇది నిదర్శనమన్నారు. తెలంగాణలో బీజేపీ ఆటలు సాగవని, సీఎం కేసీఆర్ ఎవరికీ తల వంచె రకం కాదని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్‌ను ఎదుర్కొనే



ధైర్యం లేకనే ఎమ్మెల్సీ కవితను టాగంట్ చేశారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేఖ విధానాలను బీఆర్ఎస్ పార్టీ ఎండగడుతున్నందుకే ఎమ్మెల్సీ కవితకు నోటీసులు ఇచ్చారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం కేవలం ప్రతిపక్షాల నాయ కులను టార్గెట్‌గా చేసుకుని కేంద్ర దర్యాప్తు సంస్థలచే దాడులు చేపిస్తుందని, మరి బీజేపీ నేతలపై ఎందుకు దాడులు చేయడం లేదని, వారందరూ నీతిమంతులేనా అని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

# 48 గంటల్లో కవిత అరెస్ట్ ఖాయం

# కెఎ పాల్ జోస్యం

హైదరాబాద్,మార్చి8(ప్రజామంటలు): ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఈడీ నోటీసులు అందుకున్న ఎమ్మెల్సీ కవితపై.. ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఎ పాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆమె అరెస్ట్ పై జోస్యం చెప్పారు. ఈడీ



నోటీసులు అందుకు కవిత.. ఢిల్లీలో విచారణకు హాజరవుతారని.. రెండు రోజులు విచారిస్తారని చెప్పుకొచ్చారు. మార్చి 10వ తేదీ.. అంటే 48 గంటల్లో అరెస్ట్ ఖాయం అని జోస్యం చెప్పారు. తెలంగాణ రైతులు, అమరవీరుల కుటుంబాలు, నిరుద్యోగుల కన్నీరు ఉసురు.. కేసీఆర్ కుటుంబానికి తగిలిందని శాపనార్థాలు పెట్టారు. కేసీఆర్ కుటుంబం.. దేవుడినే శత్రువు చేసుకున్నారని.. తగిన శాస్తి జరిగిందని అంటున్నారని అన్నారు. ఇప్పటికే చార్జ్‌షీట్లలో కవిత పేరును పలు సందర్భాల్లో ప్రస్తావించిన ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బినామినే అరుణ్ రామచంద్ర పిళ్లయ్ అని కోర్టు రిమాండ్ రిపోర్ట్ లో అభియోగాలు నమోదు చేశారు. ఈ రిమాండ్ రిపోర్ట్ ఆధారంగానే.. కవితకు నోటీసులు పంపించింది ఈడీ. మార్చి 9వ తేదీ ఢిల్లీలో విచారణకు హాజరుకావాలని కోరింది. మీరు చెప్పిన తేదీకి విచారణకు హాజరుకాలేనంటూ కవిత లేఖ రాయటం కూడా జరిగిపోయింది. ఈడీ సమాధానం ఎలా ఉంటుంది అనేది వేచి చూడాలి. ఈ కేసులో అరెస్టయిన సమీర్ మహేంద్రుని ఇండో స్పిరిట్ గ్రూప్‌లో పిళ్లయ్? పార్టనర్ గా ఉన్నారు. ఎల్ 1 లైసెన్స్ ఉన్న ఇండో స్పిరిట్‌లో పిళ్లయ్ కి 32.5 శాతం వాటా ఉండగా.. ప్రేమ్ రాహుల్‌కు కూడా 32.5 శాతం వాటా ఉన్నట్లు గుర్తించింది ఈడీ. ఈ పరిణామాల మద్య కేపే పాల్ స్పందించారు.. కవిత అరెస్ట్ ఖాయమని జోస్యం చెప్పారు.. పాల్ చెప్పినట్లు నిజం అవుతుందా లేదా అనేది కూడ ఆసక్తిగా మారింది.

# బిజెపి నేతల కుట్ర రాజకీయాలకు పరాకాష్ట

### మహిళా దినోత్సవాన మహిళకు అవమానం

### కెసిఆర్‌ను ఎదుర్కోలేకే కవితకు నోటీసులు

### ఢిల్లీ ధర్నాను భగ్నం చేసేందుకే ఎత్తులు

### కవితకు ఇడి నోటీసులపై భగ్గుమన్న మంత్రులు, నేతలు

హైదరాబాద్,మార్చి8(ప్రజామంటలు): ఎమ్మెల్సీ కవితకు ఇడి నోటీసులపై బిఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. మహిళా దినోత్సవం రోజుకావాలనే నోటీసులు ఇచ్చారని విమర్శించారు. కెసిఆర్‌తో తమకు ముప్పు తప్పదనే బిజెపి ఇలా డ్రామాలకు తెరతీసిందన్నారు. కవితకు నోటీసులు ఇస్తారని, అరెస్ట్ చేస్తారని బిజెపి నేతలకు ముందే ఎలా తెలుసని ప్రశ్నించారు. బిఆర్ఎస్‌ను ఎదర్కొనే ధైర్యం లేక ఇలా వేధింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కవిత ఢిల్లీలో ధర్నాకు దిగడంతో వణుకుతో ముందే నోటీసులు ఇచ్చారని మంత్రులు, నేతలు విమర్శించారు. రాజకీయ దురుద్దేశంతోనే ఎమ్మెల్సీ కవితపై ఆరోపణలు చేస్తున్నారని మంత్రి జగదీశ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. మోదీ దురాగతాలను బయట పెడుతున్న ముంఖ్యమంత్రి కేసీఆర్‌పై కుట్రలో భాగమే కవితకు నోటీసులని విమర్శించారు. అణచివేత ధోరణితోనే దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకుని ప్రతిపక్షాలను భయపెట్టాలని కేంద్ర ప్రభుత్వం చూస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. మోదీ దుర్మార్గాలకు రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. సూర్యాపేటలో తన నివాసంలో మంత్రి జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కవితకు ఈడీ నోటీసులు మోదీ ప్రభుత్వ దుర్మార్గాలకు పరాకాష్ట అన్నారు. ప్రజల కోసం పని చేసే నేతలకు కేసులు, జైళ్లు కొత్త కాదన్నారు. నియంతలు నిలబడిన చరిత్ర ఏనాడూ లేదన్నారు. బీజేపీ అసలు రూపాన్ని ప్రజా క్షేత్రంలో బట్టబయలు చేస్తామని వెల్లడించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని రాజ్యాంగ సంస్థలను బీజేపీ దుర్వినియోగం చేస్తున్నదని దుయ్యబట్టారు. ఢిల్లీలో ఆప్ ఇక్కడ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇబ్బందిపెట్టే కుట్రలో భాగగానే నోటీలు, అరెస్టులని ఆగ్రహం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆత్మస్థైర్యం దెబ్బతీసేందుకే బీజేపీ ఇలా వ్యవహరిస్తున్నదని, ఇలాంటి పప్పులు సీఎం కెసిఆర్ ముందు ఉడకవని స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌ను నిలువరించ గలం అనుకుంటున్న వారిది మూర్ఖత్వమేనని స్పష్టం చేశారు. మహిళా దినోత్సవం రోజే కవితకు నోటీసులు ఇవ్వడం కేంద్ర ప్రభుత్వం కక్ష పూరిత ధోరణిని తెలియజేస్తోందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. కేంద్రం విధానాలను ప్రశ్నించిన వారిపై కేసులతో లొంగదీసుకోవాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంపై మరింతగా పోరాడుతామని స్పష్టం చేశారు. కవితకు ఈడీ నోటీసులు మోదీ ప్రభుత్వదుర్మార్గాలకు పరాకాష్ట అని మండిపడ్డారు. మోదీ దురాగతాలను బయటపెడుతున్న కేసీఆర్ పై కుట్రలో భాగమే కవితకు నోటీసులు అని అన్నారు. అణచివేత దోరణితోనే కేంద్ర ప్రభుత్వాన్ని ఉపయోగిం చుకుని ప్రతిపక్షాలను భయపెట్టాలని బీజేపీ చూస్తోందని విమర్శించారు. మోదీ దుర్మార్గాలకు రోజులు దగ్గర పడ్డాయని వ్యాఖ్యలు చేశారు.బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఈడీ నోటీసులు జారీ చేయడం కేంద్ర ప్రభుత్వ కక్షపూరిత చర్యే అని రాష్ట్ర గిరిజన, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు. రాజకీయ దురుద్దేశంతోనే కవితకు ఈడీ నోటీసులు జారీ చేసిందన్నారు. కేంద్ర విధానాలను ప్రశ్నించిన వారిపై కేసులతో లొంగదీసుకోవాలని చూస్తున్నారని చెప్పారు. కేంద్రం ఎన్ని



బెదిరింపులకు పాల్పడినా భయపడం.. మరింతగా పోరాడుతామని సత్యవతి రాథోడ్ స్పష్టం చేశారు. ఇలాంటి కక్షపూరిత చర్యలు బీజేపీ పతనానికి నాంది అని మంత్రి పేర్కొన్నారు. దేశమంతా మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకుంటుంటే ఒక మహిళ పట్ల ఈ విధమైన కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం దుర్మార్గపు చర్య అని ఆమె మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం కవిత ఢిల్లీలో ఆందోళనకు సిద్ధమవడంతో బీజేపీకి భయం పట్టుకుందిం. మహిళలంతా తిరుగుబాటు చేస్తారనే ఇలాంటి కుట్రలు చేస్తున్నారు. ఈడీ బోడిలను అడ్డుపెట్టుకుని ఎన్ని వేషాలు వేసినా భయపడేదే లేదు అని సత్యవతి రాథోడ్ తేల్చిచెప్పారు. మహిళలను గౌరవించుకోవాల్సిన మహిళా దినోత్సవం రోజున మహిళా ప్రజాప్రతినిధి అయిన కల్వకుంట్ల కవితకు రాజకీయ దురుద్దేశంతో ఈడీ నోటీసులు ఇచ్చింది అని టీఎస్ రెడ్‌కో చైర్మన్ వై సతీష్ రెడ్డి పేర్కొన్నారు. ఇదంతా బీజేపీ కుట్రలో భాగమే అని ఆయన అన్నారు. రాజకీయంగా ఎదుర్కొనే సత్తాలేక ఇలా తమ జేబు సంస్థలతో బెదిరింపులకు గురిచేస్తున్నారు. మహిళల హక్కుల కోసం పోరాడు తున్న ఓ నాయకురాలికి మహిళా దినోత్సవం రోజుల ఈడీ నోటీసులు ఇవ్వడం బీజేపీ దిగజారుడు తనానికి నిదర్శనం అని ధ్వజమెత్తారు.

మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్ తో ఈ నెల 10వ తేదీన ఢిల్లీలో నిరసనకు కల్వకుంట్ల కవిత పిలుపు నిచ్చారు అని సతీష్ రెడ్డి గుర్తు చేశారు. అన్ని మహిళా సంఘాలు కూడా ఇందులో పాల్గొనేందుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చాయి. బీజేపీ మహిళా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు తాము సైతం కదిలివస్తామని చెప్పాయి.

అయితే.. ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున ప్రజల్లోకి వెళ్తుందని బీజేపీకి భయం పట్టుకుంది. మహిళలకు బీజేపీ సర్కారు ఇచ్చిన హామీ నెరవేర్చలేదని, దేశంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అడ్డుకోలేకపోతు న్నామనే విషయాలు ప్రజలందరికి తెలిసిపోతాయని కేంద్ర సర్కారుకు భయం మొదలైంది. అందుకే ఎలాగైనా కవిత కార్యక్రమాన్ని అడ్డుకోవాలనే దురుద్దేశంతోనే ఈడీ నోటీసులు ఇచ్చింది. ఈ నెల 9న విచారణకు పిలిచి రెండు రోజుల పాటు విచారణ పేరుతో ఆపేస్తే ఢిల్లీలో నిర్వహిం చాల్సిన కార్యక్రమం ఆగపోతుందని బీజేపీ దుష్ట ఆలోచన చేసిందని సతీష్ రెడ్డి పేర్కొన్నారు. కుంభకోణా లకు కేరాఫ్ అయిన బీజేపీకి ఇతర పార్టీలపై ఆరోపణలు చేయడం అలవాటుగా మారిపోయింది అని సతీష్ రెడ్డి ధ్వజమెత్తారు. లక్షల కోట్ల అదానీ కుంభకోణంపై పెదవివిప్పని బీజేపీ నేతలు.. ఇతర పార్టీలపై మాత్రం ఇష్టారాజ్యంగా ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తోంది. బీజేపీ ఎన్నికల పనిలో బిజీగా ఉంటే.. అపోజిషన్ పార్టీలను అడ్డుకునే పనిలో బీజేపీ జేబు సంస్థలైన ఈడీ, సీబీఐ బిజీగా ఉన్నాయి. బీజేపీ అక్రమాలను, అరాచకాలను ప్రశ్నించిన వారిని ఈడీ, సీబీఐ, ఐటీతో అణచివేయాలని చూస్తున్నారు. బీజేపీకి ధీటుగా ఉన్న పార్టీలపైనే విచారణ సంస్థల దాడులు, నోటీసులే దీనికి నిదర్శనం. గతంలో పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీని బీజేపీ తీవ్ర ఇబ్బందులకు గురి చేసింది. ఆమె సన్నిహితులను కేసుల పేరుతో వేధించింది అని ఆయన గుర్తు చేశారు. ఇక మహిళా నాయకులను కించపరుస్తూ మాట్లాడటం బీజేపీకి వెన్నతో పెట్టిన విద్య అని సతీష్ రెడ్డి పేర్కొన్నారు. గతంలో రాహుల్ గాంధీ పుట్టుక గురించి ఏకంగా బీజేపీకి చెందిన ఓ రాష్ట్ర ముఖ్యమంత్రే అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఓ మాతృమూర్తిని అవమానించారు. బీజేపీ అక్రమాలు వెలికి తీసిన స్వాతి చతుర్వేది అనే జర్నలిస్టును రాయలేని భాషలో తిట్టారు. ఇలా చాలా మంది మహిళా నాయకులను బీజేపీ వాట్సాప్ యూనివర్సిటీ బ్యాచులు వెంటపడి వేధించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. మహిళలను వేధిస్తున్న, కనీస గౌరవం కూడా ఇవ్వని బీజేపీని అడ్డుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అని సతీష్ రెడ్డి అన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులను వేధించడంలో భాగంగానే ఎమ్మెల్సీ కవితకు ఈడీ నోటీసులు జారీ చేసిందని అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ విమర్శించారు. జాగృతి ద్వారా తెలంగాణ ప్రజలను చైతన్యవంతులను చేసిన కవిత ఇప్పుడు దేశ ప్రజలను జాగృతి చేయడంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తుంటే అడ్డుకోవడానికి కేంద్రం ఈడీ ద్వారా నోటీస్ ఇప్పించింది అని క్రాంతి కిరణ్ ఆరోపించారు. ఈడీ నోటీసులతో కవితను బెదిరించినా, వేధింపులకు గురి చేసినా ఆమె ప్రజాక్షేత్రాన్ని వదలరని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అదానీకి లక్షల కోట్ల లబ్ది చేకూర్చుతూ ప్రజాధనాన్ని కొల్లగొడుతున్న మోదీకి, అమిత్ షాకు ఈడీ, సీబీఐ ఎందుకు నోటీసులు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఒక వైపు తెలంగాణ ప్రభుత్వాన్ని, మరోవైపు కవితను టాగంట్ చేస్తుంటే తెలంగాణ ప్రజలు సహించరు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి తగి బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే కాంత్రి స్పష్టం చేశారు.

# హస్తినకు కవిత

### 10న దీక్ష కోసం హస్తినకు కవిత


### ఇడి నుంచి సమాధానం రాకున్న పయనం

### సిఎం కెసిఆర్‌తో ఫోన్లో మంతనాలు

### ధైర్యం నూరిపోసిని తండ్రి కెసిఆర్

### కవిత వెంట బిఆర్ఎస్ ముఖ్య నేతల పయనం

హైదరాబాద్,మార్చి8(ప్రజామంటలు): ఢిల్లీ బయలుదేరి వెళ్లే ముందు ప్రగతిభవన్ వెళ్లని ఎమ్మెల్సీ కవిత.. తండ్రి, సీఎం కేసీఆర్‌తో ఫోన్‌లో మంతనాలు జరిపారు. తండ్రి ఇచ్చిన ధైర్యంతోనే ఆమె ఢిల్లీకి బయలుదేరినట్లు సమాచారం. ఈ సందర్భంగా బిడ్డకు.. ధైర్యం చెప్పారని తెలుస్తోంది. అనుకున్న ప్రకారం ముందుకు వెళ్లు.. నీ కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం కొనసాగించు అని కెసిఆర్ స్పష్టం చేశారనిచెబుతున్నారు. తండ్రి చెప్పిన మాటలతోనే.. అప్పటికప్పుడు కవిత ఢిల్లీ బయలుదేరి వెళ్లినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో బీఆర్ఎస్ పార్టీ మొత్తం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బీజేపీ అకృత్యాలపై న్యాయపరంగా పోరాటం కొనసాగించాలని.. అందుకు అన్ని విధాలుగా అండదండలు ఉంటాయని భరోసా ఇచ్చారని సమాచారం. విచారణ వాయిదా వేయాలంటూ రాసిన లేఖపై.. ఈడీ ఎలా స్పందిస్తుంది.. ఎలాంటి సమాధానం ఇస్తుంది అనేది వేచి చూద్దామని.. వారి సమాధానం ఆధారంగా స్పందించాల్సిన తీరుపై చర్చిద్దామని కేసీఆర్ ధైర్యం చెప్పారని ప్రచారం సాగుతోంది. మార్చి 10వ తేదీ ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మహిళా రిజర్వేషన్ బిల్లుపై కవిత దీక్ష చేయనున్నారు. ఈడీ విచారణకు రావాల్సిందే అని మళ్లీ స్పష్టం చేస్తే మాత్రం.. పరిణామాలు ఎలా ఉంటాయి.. కవిత ఎలా స్పందిస్తుంది.. కేసీఆర్ యాక్షన్ ప్లాన్ ఎలా ఉంటుంది అనేది ఆసక్తిగా మారింది. దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఈడీ నుంచి నోటీసులు అందాయి. దీంతో ఒక్కసారిగా తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ అయ్యింది. 9న రావాలని నోటీసులో ఈడీ పేర్కొనగా.. 15న వస్తానని




అధికారులకు కవిత లేఖ రాశారు. అయితే.. కవిత రెక్వెస్ట్‌పై ఈడీ నుంచి ఎలాంటి రియాక్షన్ వస్తుందో అనేదానిపై బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొంది. కవిత కోరినట్లు 15న ఈడీ విచారణకు అనుమితి స్తుందా..? లేదా అనేదానిపై స్పష్టత రావాల్సి ఉంది. 9,15 తేదీల్లో కాకుండా మరోరోజు పిలుస్తుందా..? అనేదానిపై పూర్తి స్పష్టత అవకాశం కనిపిస్తోంది. నోటీసులు వస్తాయని ముందు నుంచే బీఆర్ఎస్ శ్రేణులు భావించాయని సోషల్ మీడియాలో దీనిపై పెద్ద చర్చే జరుగుతోంది. ఈడీ నుంచి వచ్చేసమాధానాన్ని బట్టి ఢిల్లీకి బయల్దేరాలని మొదట కవిత భావించారు. అయితే.. ఈడీకి లేఖ రాసి గంటలు గడుస్తున్నా ఎలాంటి సమాధానం లేకపోవడంతో ముందుగా అనుకున్నట్లుగా షెడ్యూల్ ప్రకారమే కవిత ఢిల్లీకి బయల్దేరారు. అంతకుముందు ప్రగతిభవన్‌కు వెళ్లిన ఆమె.. తన తండ్రి కేసీఆర్‌తో భేటీ అవ్వాలని భావించారు. కానీ.. సమయం లేకపోవడంతో కవితకు ఫోన్ చేసిన కేసీఆర్ సుమారు 15 నిమిషాలపాటు ఈడీ నోటీసులు, న్యాయ సలహాలపై చర్చించాక కవిత ఈ నిర్ణయం తీసుకున్నారని తెలియవచ్చింది. కవితతోపాటు బీఆర్ఎస్ ముఖ్యనేతలు కూడా ఢిల్లీ వెళ్తున్నట్లు తెలియవచ్చింది. మరోవైపు కవిత నివాసం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదించాలని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష పార్టీలు మహిళా సంఘాలతో కలిసి భారత్ జాగృతి జంతర్ మంతర్ వద్ద ఒకరోజు నిరాహార దీక్షను తలపెట్టింది. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ కవితే దగ్గరుండి చూస్తున్నారు. సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి దీక్షను ప్రారంభిం చనున్నారు. దీక్షా కార్యక్రమంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు విపక్ష పార్టీలకు చెందిన నేతలు పాల్గొంటారు. కవిత దీక్షకు జమ్ము కశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మద్దతు పలికారు. దీక్ష ముగింపునకు సీపీఐ కార్యదర్శి డి. రాజా హాజరుకానున్నారు. కవిత దీక్షకు సంఘీభావంగా దేశంలోని 18 పార్టీలకు చెందిన నేతలు, ఆయా పార్టీల బృందాలు పాల్గొననున్నాయి. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల నుంచి వివిధ మహిళా సంఘాలు, మహిళా హక్కుల కోసం పోరాడుతున్న సంస్థలు పాల్గొనబోతున్నాయి. ముఖ్యంగా కవిత చేపట్టిన ఈ దీక్షకు రాజ్యసభ సభ్యుడు సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ ప్రత్యేకంగా హాజరుకానున్నారు.

# ఎస్సీ వర్గీకరణ చేయకపోతే బీజేపీని పాతరేస్తం

**జనగామ మార్చి 08 (ప్రజామంటలు):** దేశంలో గత ఏడు దశాబ్దలకు పైగా తమ జనాభాకు మించి ఎస్సీ రిజర్వేషన్లను ఏకపక్షంగా దోచుకుంటున్న కులాలకు తొత్తుగా వ్యవహరిస్తూ, ఇప్పటికి రిజర్వేషన్ల కోసం నిరీక్షిస్తున్న కులాలకు బీజేపీ ద్రోహం చేస్తుందని ఎంఆర్పీయస్ జనగామ జిల్లా కన్వీనర్ పైస రాజశేఖర్ మాదిగ అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు పార్లమెంట్ లో చట్టబద్ధత కల్పించకుండా మోసం చేస్తున్న బిజెపి వైఖరిని నిరసిస్తూ ఎం.ఆర్.పి.ఎస్, ఎం.ఎస్.పి ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని చిల్పూర్ మండల కేంద్రంలో రాజవరంలో ప్రారంభమై ఐదవ రోజు స్టేషన్ ఘనపూర్ తాటికొండ, కొత్తపల్లి గ్రామాలకు చేరుకొనగా ఎం.ఎస్.పి. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంఛార్జి చాడ ఏలీయా మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా గ్రామస్థులు నాయకులు స్వాగతం పలికారు. ఈ పాదయాత్ర లో పాల్గొన్న ఎంఆర్పీయస్ జనగామ జిల్లా కన్వీనర్ పైస రాజశేఖర్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పండిట్ దీన్ దయల్ అంత్యోదయ సిద్ధాంతానికి స్ఫూర్తిగా ఉందని ప్రకటించిందన్నారు. దేశంలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చింది. కానీ నేటికీ తొమ్మిది ఏండ్లుగా సంపూర్ణ మెజారిటీతో దేశాన్ని పరిపాలిస్తు కూడా వర్గీకరణ చేయకుండా మాదిగలను, ఉప కులాల ప్రజల్ని ఘోరంగా మోసం చేసిందని అన్నారు.బీజేపీ మాటలకు, హామీలకు, ఆచరణకు ఏ మాత్రం సంబంధం ఉండదని అన్నారు.ప్రజలను నమ్మించడంలో, నమ్మిన ప్రజలను నట్టేట్ట ముంచడంలో బీజేపీ ఈ భూమి మీద నంబర్ వన్ స్థానంలో ఉంటుందని అన్నారు.దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఎస్సీ వర్గీకరణకు సంపూర్ణ మద్దతు ప్రకటించాయని, పార్లమెంట్ లో బిల్లు పెడితే మద్దతు తెలుపుతామని ప్రధానమంత్రికి లేఖలు కూడా



వ్రాశాయని అన్నారు. అయితే దేశంలో ఎస్సీ రిజర్వేషన్లను ఏకపక్షంగా దోచుకుతింటున్న కొన్ని కులాలు మాత్రమే వర్గీకరణను వ్యతిరేకిస్తున్నాయని, వారికి బీజేపీకి అండగా ఉంటూ వర్గీకరణను విస్మరిస్తుందని అన్నారు.దోపిడీదారులకు కొమ్ము కాస్తున్న బీజేపీని మాదిగలు రాజకీయంగా బొంద పెట్టేందుకు సిద్ధం అవుతున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ చేయకపోతే తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలు ఓట్లు వేయరని, మాదిగ వాడల్లోకి బీజేపీని అడుగు పెట్టనీయరని అన్నారు. వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని చెప్పి, 28 ఏండ్లుగా మద్దతు తెలిపి,అధికార అహంకారంతో దారుణంగా మోసం చేసిన బీజేపీ నేతలు ఏ ముఖం పెట్టుకొని మాదిగ వాడల్లోకి వస్తారో చూస్తామని అన్నారు.నమ్మిన మాదిగ ప్రజలను బీజేపీ మోసం చేసిందని, తెలంగాణ ప్రజలు బీజేపీని నమ్మితే మాదిగల్లాగే మోసపోతారని ,బీజేపీ వల్ల మోసాలు, దారుణాలు, ఘోరాలు తప్ప ఏమీ మిగలవు అని అన్నారు. బీజేపీకి తెలంగాణలో రాజకీయంగా ఎదగాలనే కోరిక ఉంటే మెజారిటీ జనాభా కలిగిన మాదిగలను దూరం చేసుకోకుండా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం బీజేపీ ప్రభుత్వ మెడలు వంచేందుకు మాదిగ సమాజాన్ని మరో యుద్ధానికి సిద్ధం చేయడం కోసమే మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు మాదిగల సంగ్రామ పాదయాత్రలు చేపట్టామని అన్నారు. ఏప్రిల్ 4 న హైదరాబాద్ ను ముట్టడిస్తామని అన్నారు. ఈ పాదయాత్రలో ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా కోకన్వీనర్లు ఇనుముల అనిల్ మాదిగ ,బొట్ల మహేష్ మాదిగ ,ఎమ్మెస్పీ సీనియర్ నాయకులు నలిమేల నాగరాజు మాదిగ, మంద శీను మాదిగ, ఎంఎస్పి చిల్పూర్ మండల ఇన్చార్జ్ ఆరూరి శ్రీనివాస్ మాదిగ, జీడీ జీవన్ మాదిగ స్టేషన్ఘన్పూర్ నాయకులు గోవింద ఇస్సాకు మాదిగ, గాదె శ్రీధర్ మాదిగ,కాంగ్రెస్ నాయకులు సుమన్ నాయక్ నలిమేల ఏలీయా, వసంత్, గోవింద్ సంపత్ మాదిగ, గండి భాస్కర్ మాదిగ, జోగు రాజు మాదిగ, రాహుల్, మల్లేష్, సోనీ, రచన, జైశ్రీ సుమలత, ఈశ్వర్, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## భాజపా మహిళా మోర్చా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**జగిత్యాల మార్చి 08 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా మహిళామోర్చా అధ్యక్షురాలు సురతాని భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా



జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ బీజేపీ నాయకురాలు డా. భోగ శ్రావణి పాల్గొని ఆమె మాట్లాడుతూ..... ప్రతి స్త్రీ ఒక ఆదిశక్తి అని, ఆడవాళ్ళు ఎందులో తక్కువ కాదని, ప్రతి రంగంలో ఆడవాళ్లు మగవారితో పాటు సమానంగా పోటీపడుతున్నారని, స్త్రీలను గౌరవించడం మన భారతీయ సంస్కృతి అని, మహిళలను అణిచివేసే ప్రయత్నం చేయకూడదని సూచించారు. అనంతరం రాయికల్ మెప్మా ఆర్పీలను ,మున్సిపల్ కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, భీమనాతిని ఉమాదేవి, ముదిగంటి ఉమాదేవి, సునంద, బాలే శోభారాణి, పడాల పూర్ణిమ, ఠాకూర్ విద్య, సామల అంజలి, అంజమ్మ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పేద ఆడబిడ్డ వివాహానికి పుస్తె, మట్టెలు అందించిన ముక్కెర

**జనగామ మార్చి 08 (ప్రజామంటలు):** జనగామ మండలం పెంబర్తి గ్రామానికి చెందిన పేదింటి ఆడబిడ్డ బూర్గుల భవిత పెళ్లికి బిజెపి రాష్ట్ర నాయకులు, సామాజిక సేవకులు ముక్కెర తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో పుస్తె మట్టెలు విరాళంగా అందించడం



జరిగింది.ఇట్టి పుస్తె మట్టెలను బీజేపీ నాయకులు పేదింటి ఆడబిడ్డ భవితకు అందజేశారు.ఈ సందర్భంగా భవిత మాట్లాడుతూ.... పుస్తె మట్టెలు విరాళం అందించిన ముక్కెర తిరుపతి రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జనగామ మండల ప్రధాన కార్యదర్శి నిమ్మల మధు, మండల కార్యదర్శి గుండా రాజు, పెంబర్తి బిజెపి బూత్ అధ్యక్షులు బండ మల్లిఖార్జున్, బండ శ్రీనివాస్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు చింతపండు వెంకటేష్, నాయకులు గోలనుకొండ శ్రీను, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జారి చేసిన జి.ఓ. ప్రకారం మహిళలకు సెలవులు ఇవ్వాల్సిందే

**జనగామ మార్చి 08 (ప్రజామంటలు):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళ ఉద్యోగస్థులందరికి ప్రత్యేక సెలవు మంజూరీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం జారి చేసిన జి.ఓ. ప్రకారం సెలవులు ఇవ్వాల్సిందేనని జనగామ కౌన్సిలర్ జక్కుల వేణుమాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం జనగామలో ఒక ప్రకటన విడుదల చేశారు. జి.ఒ. కు విరుద్దంగా కొన్ని మండలాల అధికారులు ఆ రోజున ఐచ్చిక సెలవును ప్రకటించారని, మహిళ ఉద్యోగస్థులందరికి ప్రభుత్వం కల్పించిన ప్రత్యేక సెలవును కోల్పోయేలా చేసి మహిళ దినోత్సవం రోజున మహిళలను అగౌరవపరిచారని ఆరోపించారు. చట్టసభలలో మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన 33 శాతం రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ లో ఆమోదం అయ్యేదాక ఉద్యమించాలని అనిత పిలుపునిచ్చారు.



## ఆరోగ్య మహిళా పథకం ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

**జగిత్యాల మార్చి 08 (ప్రజామంటలు):** ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా మహిళల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆరోగ్య మహిళా పథకాన్ని గాంధీ నగర్ ప్రాథమిక అరోగ్య కేంద్రం లో ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా





సంజయ్ కుమార్, జెడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్,జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా, లైబ్రరీ చైర్మన్ డా. చంద్ర శేఖర్ గౌడ్. అలాగే ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లు బి ఎస్ లత, మంద మకరందు, మున్సిపల్ చైర్పర్సన్ గోలి శ్రీనివాస్, డిఎంహెచ్ఓ శ్రీధర్, స్థానిక కౌన్సిలర్ బాలే లత శంకర్, డా. జైపాల్ రెడ్డి, కౌన్సిలర్ వాణీ శ్రీనివాస్, దామోదర్ రావు, ఆనంద్ రావు, గంగాధర్, నాయకులు, మహిళలు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా లీగల్ సర్వీసు అథారిటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**తరిగొప్పుల మార్చి 08 (ప్రజామంటలు):** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మండలం కేంద్రంలోని రైతు వేదిక లో జిల్లా లీగల్ సర్వీసు అథారిటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా లీగల్ ఎయిడ్ కౌన్సిల్ న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల హక్కులపై అవగాహన సదస్సును ఏర్పాటు చేసినందుకు జిల్లా లీగల్ సర్వీస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే స్త్రీల పట్ల అందరూ గౌరవంతో ఉండాలని వారి హక్కులకు స్వేచ్ఛకు ఎవరు భంగం కలిగించద్దని వారిని అన్ని రంగాలలో సమానంగా చూడాలని ఇలాంటి చట్టాలను భారత రాజ్యాంగంలో పొందుపరిచారని పేర్కొన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టేందుకు చట్టాలను వినియోగించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. స్త్రీ లేనిదే సృష్టి లేదని స్త్రీలను గౌరవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీస్ కౌన్సిల్ న్యాయవాదులు ఇట్టబోయిన జోత్స్న, స్వప్న, భవాని, బాలకృష్ణ, మండల సమైక్య మహిళా అధ్యక్షురాలు సీఏ, వివో లు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు

- నా ఎదుగుదలను ఓర్వలేకనే అసత్య ప్రచారాలు
- డబ్బులు తీసుకున్నట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధం
- మాజీ ఎంపీపీ బొజ్జ రవీందర్ యాదవ్

**వేలేరు మార్చి 08 (ప్రజామంటలు) :** తనపై తప్పుడు ఆరోపణలు చేస్తే చూస్తూ సహించేది లేదని మాజీ ఎంపీపీ, ఉమ్మడి జిల్లా జిఎంపిఎస్ అధ్యక్షుడు బొజ్జ రవీందర్ యాదవ్ హెచ్చరించారు. మల్లికుదుర్ల గ్రామానికి చెందిన నలుగురు అన్నదమ్ముల భూమి తగాదా పంచాయతీ లో యాదవ సంఘం పెద్దమనిషిగా తోటి గ్రామ పెద్దలతో కలిసి తీర్మానం చేసామే తప్ప ఏ ఒక్కరి పక్షానో మాట్లాడలేదని తెలిపారు. ఈ విషయం లో కుంట జంపరాజు, కుంట పెద్దరాజు లు తనపై వేలేరు ఎస్ఐ నవీన్ కుమార్ పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని వాటిని ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. తాను డబ్బులు తీసుకున్నట్లు ఏమైనా ఆధారాలు ఉంటే వేలేరు మండల కేంద్రంలోనైనా మల్లికుదుర్ల గ్రామ పంచాయితీ దగ్గరైనా ఎక్కడైనా అవి మీరు నిరూపిస్తే తాను దేనికైనా సిద్ధం అని హెచ్చరించారు. ఎస్ఐ నవీన్ కుమార్ కేవలం ఇరు వర్గాల తగాధ విషయంలో ఇద్దరి పై కేసులు పెట్టడం జరిగిందే తప్ప ఎలాంటి అక్రమాలకు వారు పాల్పడలేదు అని తెలియచేసారు. అన్నదమ్ముల భూ పంచాయతీ లో కుంట సమ్మయ్య, కుంట భీమయ్య లు కులం పెద్దమనుషులకు పిర్యాదు అయ్యారని, కుల సంఘం పెద్ద మనుషుల తీర్మానం మేరకే భూ పంచాయతీని పరిష్కారం చేశామని అన్నారు. తీర్మానం నచ్చని కుంట జంపరాజు , పెద్ద రాజు లు తనపై కావాలనే తప్పుడు




ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. తన రాజకీయ ఎదుగుదలను ఓర్వలేకనే ప్రజల్లో తనపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.

## మధురానగర్‌లో విమెన్స్ డే సెలబ్రేషన్స్

- జీహెచ్ఎమ్సీ కార్మికులకు డేలీ నీడ్స్ పంపిణీ

**సికింద్రాబాద్ మార్చి 08 (ప్రజామంటలు):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ మధురనగర్ కాలనీలో జీహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులకు కంటెస్టెంట్ కార్పొరేటర్, బీజేపీ నాయకురాలు మేకల కీర్తి హర్ష కిరణ్ ఆధ్వర్యంలో సన్మానం చేసి బియ్యం, కూరగాయలు, నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేకల కీర్తి మాట్లాడుతూ.... ప్రపంచంలో మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని, మహిళా స్వశక్తిని చాటాలని మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని అన్నారు. పదిమందికి ఆదర్శంగా నిలబడి మహిళా శక్తిని నిరూపించుకోవాలని మేకల కీర్తి అన్నారు. అందరికి ప్రపంచ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల



సారంగపాణి, నాయకులు మేకల హర్ష కిరణ్, విజయ్ కుమార్, ఖయ్యూం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్టిట్యూడ్ స్కూల్లో మహిళా దినోత్సవ సంబరాలు

**ఎల్కతుర్తి మార్చి 08 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలోని ఆల్టిట్యూడ్ స్కూల్లో మహిళా దినోత్సవ సంబరాలు వైభవంగా జరిపారు స్కూల్ కరస్పాండెంట్ కార్తీక్ రావు. ప్రిన్సిపాల్ ప్రవీణ్ మాట్లాడుతూ.... ప్రతి పనిలోనూ మహిళలే ముందున్నారని తల్లిగా, చెల్లిగా ఉపాధ్యాయులుగా సైనికులుగా అన్ని రంగాల్లో ముందున్నారని తెలిపారు. ఇందులో భాగంగా మహిళ ఉపాధ్యాయులచే కేక్ కట్ చేయించి సంబరాలు జరిపారు. ఇందులో సుమలత స్నేహలత ఆశా బేగం, ఉషారాణి, లావణ్య స్వప్న ఐశ్వర్య మౌనిక, రజిత, అంకిత, రచన, విద్యార్థిని విద్యార్థులు, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





మెట్ పల్లి జ్యోతి బావు పూలె స్కూల్లో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా మణులకు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ వేణుగోపాల్, టీచర్స్ రాధ, ప్రవీష, విజయ, వనిత,.అరవింద్ రాకేష్, ఏఎన్ఎం సుజాత, తదితరులు



జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ గ్రామంలో అవుదొడ్డి రాజు తీవ్ర అనారోగ్యంతో మరణించగా, అంత్యక్రియలకు శాగ ధనప్రకాష్ సుజనా ఫౌండేషన్ తరపున కర్ర సహాయం చేసిన ఫౌండేషన్ వ్యవస్థాపకులు శాగ దేవరాజ్.



మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఆసుపత్రి ఎంసిహెచ్ లో మహిళా సిబ్బంది అందరికీ ఘన సన్మానాలు చేయగా పాల్గొన్న ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.సుగుణాకర్ రాజు, డాక్టర్లు, సిస్టర్లు, పారా మెడికల్ స్టాఫ్, శానిటేషన్ అండ్ సెక్యూరిటీ స్టాఫ్.

## ఆక్స్ ఫర్డ్ స్కూల్‌లో ఉమెన్స్ డే సెలబ్రేషన్స్

**చిగురుమామిడి మార్చి 08 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పాఠశాలలో బుదవారం ఉమెన్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మహిళా ఉద్యోగులను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య మాట్లాడుతూ.... భారత దేశంలో స్త్రీకి ఎంతో





గౌరవం ఉందని, మన రాష్ట్రపతి ఒక మహిళ కావడం చాలా గర్వించ దగ్గ విషయం అని అన్నారు. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో దూసుకుపోతున్నారు. నిత్య జీవితంలో ఒక స్త్రీ పాత్ర వేలకట్టలేము అన్నారు. పిల్లలు చిన్నతనం నుంచే తల్లిని, చెల్లిని పర స్త్రీలను గౌరవించడం నేర్చుకోవాలని

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరిపిన టిపియుఎస్ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం

**జగిత్యాల మార్చి 08 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ వికెబి ఫంక్షన్ హాల్ లో టిపియుఎస్ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా శాఖ వారి



ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు హాజరై మహిళ ఉపాధ్యాయులను సన్మానించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ చైర్మన్ దావా వసంత. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు నరేందర్ రావు రాష్ట్ర ఉపాధ్యక్షులు, వొడ్నాల రాజశేఖర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రావు, జిల్లా అధ్యక్షులు దేవయ్య రాష్ట్ర సాంస్కృతిక కన్వీనర్ ఎలిగేటి రాజేంద్రప్రసాద్, ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలతో వంట చేయించిన ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి

**ఎన్.ఎస్.యు.ఐ.**

**జనగామ మార్చి 08 (ప్రజామంటలు):** జనగామ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ పిల్లలతో వంట చేపిస్తున్నారని తెలుసుకొని హాస్టల్ కి వెళ్లి ఎన్.ఎస్.యు.ఐ.




జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభిగౌడ్ ఆధ్వర్యంలో దర్నా నిర్వహించారు. హాస్టల్ పిల్లలతో వంట చేయించిన జనగామ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ ప్రిన్సిపాల్ ని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ స్పందించి దానికి కారకులైన వారిపైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ జిల్లా అధ్యక్షులు లోకుంట్ల ప్రవీణ్, ఎన్ఎస్‌యూఐ నాయకులు థారిక్ ఇలాహి, సాయి, గోపి, శివ, ప్రేమ్, సతీష్,అజయ్, అనిల్, బాల స్వామి, సంపత్, శివ, రవితేజ, చరణ్ పాల్గొన్నారు.

### మహిళ సంఘాలకు

## మంజూరైన 10 కోట్ల రుణాలు

**ప్రొసీడింగ్స్ కాపీలను అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**జగిత్యాల మార్చి 08 (ప్రజామంటలు):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జగిత్యాల రూరల్ మండల చల్ గల్ గ్రామ మ్యాంగో మార్కెట్









యార్డ్ లో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని నియోజకవర్గంలో మహిళ సంఘాలకు మంజూరైన 10 కోట్ల రుణాల ప్రొసీడింగ్స్ కాపీలను మహిళ సంఘాలకు అందజేసి, మహిళ అధికారులు, మహిళా ప్రజా ప్రతినిధులను శాలువా తో సత్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్, జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా. అనంతరం మహిళ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ చైర్మన్ డా చంద్ర శేకర్ గౌడ్, అడిషనల్ కలెక్టర్ లు బి.ఎస్. లత, మంద మకరందు, మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మోర హనుమండ్లు, ఏఎం సి ఛైర్మెన్ నక్కల రాధ రవీందర్ రెడ్డి, కొప్పుల ట్రస్ట్ ఛైర్మెన్ కొప్పుల స్నేహాలత,మాజీ ఏఎమ్సి ఛైర్మెన్ శీలం ప్రియాంక, ఎమ్మెల్యే డా. సంజయ్ సతీమణి రాధిక సంజయ్, సర్పంచ్ ఎల్ల గంగ నర్సు రాజన్న, ఉప సర్పంచ్ పద్మ, ఏఎంసి వైస్ చైర్మన్ అసిఫ్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మొగిలిపేట ఇండియన్స్ జెర్సీ ప్రారంభోత్సవం

**మల్లాపూర్ మార్చి 08 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండల కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఎంపీఎల్ సీజన్-1 లో భాగంగా మొగిలిపేట గ్రామానికి చెందిన మహబూబ్ ఖాన్ టీమ్ మొగిలిపేట ఇండియన్స్ జెర్సీ




ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది, దీనికి ముఖ్య అతిథిగా మండల జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్, గ్రామ ఎంపీటీసీ ఓస సత్తమ్మ-రాజారెడ్డి, బిఆర్యస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దేవర సురేష్ రావు, నాయకులు దశ రెడ్డి, మోకు ప్రవీణ్, మిట్టపెల్లి మహేష్, గోల్కొండ దిలీప్, గొల్లవత్తిని విజయ్, క్రీడాకారులు మరియు యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్దే లక్ష్యంగా నిర్ణయాలు

● **మున్సిపల్ చైర్పర్సన్ రాధిక**

**హుజురాబాద్ మార్చి 08 (ప్రజామంటలు):** హుజురాబాద్ మునిసిపల్ లోని హుజురాబాద్ పట్టణంతోపాటు, విలీన గ్రామాల వివిధ సమస్యలు పరిష్కరించడం కోసం అభివృద్ధి లక్ష్యంగా వివిధ నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని హుజురాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ గందె రాధిక అన్నారు. బుధవారం చైర్పర్సన్ రాధిక అధ్యక్షతన మున్సిపల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో హుజురాబాద్ పట్టణములో రూ.4.00 లక్షలతో కుక్కలను, కోతులను పట్టుటకు, హుజురాబాద్ పట్టణము, విలీన గ్రామాలలోని ఏడు వివిధ దేవాలయములలో రూ . 1.25 లక్షలతో శ్రీ రామ నవమి ఉత్సవాలను జరుపుటకు, హుజురాబాద్ పట్టణములో ఉగాది పండుగ సందర్భముగా పోచమ్మ గుడి వద్ద రూ .30,200 లతో ఏర్పాట్లు చేయుటకు, హుజురాబాద్ పట్టణము లో వేసవి కాలము దృష్ట్యా రూ . 2.00 కేసి క్యాంప్, ఇప్పల్ నర్సింగాపూర్ లోని (2) నర్సరీ లకు గ్రీన్ షెడ్ ఏర్పాటు చేయుటకు, హుజురాబాద్ పట్టణము లో వేసవి కాలము దృష్ట్యా హరితహారం కార్యక్రమములో భాగముగా మొక్కలకు నీటిని సరఫరా చేయుటకు రూ.3.50 లక్షలతో (4) నెలల పాటు (2) టాంకర్లు ఎంగేజ్ చేయుటకు, హుజురాబాద్ పురపాలక సంఘమునకు 14 వ ఆర్థిక సంఘము 2018-19 సంవత్సరములో కేటాయించిన ( 5 ) పనులను రద్దు చేసి వాటి స్థానములో రూ. 35.53 లక్షలతో జేసిబి కొనుగోలు చేయుటకు సిడిఎంఏ ఆమోదము కొరకు పంపుటకు, ప్రభుత్వమూ వారు 15 వ ఆర్థిక సంఘము క్రింద మంజూరి చేసిన రూ. 56,15,584 లతో వాటర్ వాటర్ సప్లై మిస్సింగ్ గాప్స్ పైపు లైనులు వేయుటకు, డమ్మీ వేయుటకు, నాలుగు స్వచ్ఛ ఆటోలు కొనుగోలు చేయుటకు, పారిశ్యుద్ధ విభాగము నందు రూ. 76,900 వాహనముల యొక్క ఆయిల్ చేంజ్, చిన్న చిన్న రిపైర్లు చేపట్టుటకు, హుజురాబాద్ పట్టణములోని హిందూ శ్మశాన వాటిక యందు రూ.50,000 లతో టాయిలెట్ లకు (16) వుడ్ ప్లాస్టిక్ డోర్స్ ఏర్పాటు చేయుటకు, హుజురాబాద్ పట్టణములోని హిందూ శ్మశాన వాటిక యందు రూ. 4.00 లక్షలతో హైమాస్ లైట్లు ఏర్పాటు చేయుటకు, హుజురాబాద్ పట్టణములోని వివిధ వార్డులలో రూ.15.25 లక్షలతో కరెంట్ పోల్స్ ప్రక్కకు జరుపుటకు, కొత్త పోల్స్ ఏర్పాటు చేయుటకు, మసీద్ కమిటీ వారి కోరిక మేరకు హుజురాబాద్ పట్టణములో 2.50 లక్షలతో రంజాన్ పండుగ సందర్భముగా తగిన ఏర్పాటు చేయుటకు, స్వచ్ఛ భారత్ మిషన్ ఫండ్స్ రూ. 3.04 లక్షలతో డంపింగ్ యార్డ్ నందు పెద్ద ర్ మిషన్ కొరకు షెడ్ నిర్మాణము చేపట్టుటకు సమావేశం ఆమోదించనైనదని ఆమె తెలిపారు. సభలో





64 అంశాల గాను 59 అంశాలను ఆమోదించగా మిగతా 5 అంశాలను వాయిదా వేసినట్లు ఆమె తెలిపారు. 216 జీవో ప్రకారం మున్సిపల్ సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా పడిన తరువాత 24 గంటల లోగా సమావేశం ఏర్పాటు చేస్తే కోరం అవసరం లేదని 216 జీవో చెప్తుందని ఆ చట్టం ప్రకారం హాజరైన ఎనిమిది మంది కౌన్సిలర్ల తో సమావేశం నిర్వహించి 59 అంశాలను ఆమోదించినట్లు చైర్ పర్సన్ రాధిక తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎస్. సమ్మయ్య, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

# రేషన్ షాపును సందర్శించిన తీన్మార్ మల్లన్న టీం

● **50 కిలోలకు బదులు అధికారులు 40 కిలోల బస్తాలు పంపిస్తున్నారన్న డీలర్**

● **అధికారులు సరైన తూకం వేసి పంపాలని డిమాండ్ చేసిన జిల్లా అధ్యక్షుడు అఖిల్ పాషా.**

**కరీంనగర్ మార్చి 08 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో రేషన్ డీలర్లు రేషన్ వినియోగదారులకు సరైన తూకం వేయడంలేదని, 250 గ్రాముల బస్తా తో జోకి ప్రజలకు పంపిణీ చేస్తున్నారన్న సమాచారం తో తిమ్మపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో ఉన్న రేషన్ షాప్ ఆకస్మికంగా సందర్శించిన తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు అఖిల్ పాషా. తనే స్వయంగా రేషన్ షాపులో తన రేషన్ కార్డ్ నెంబర్ ద్వారా బియ్యం తీసుకోగా బస్తా వేసి బియ్యం జోకడంతో ఇదేం అన్యాయం, బస్తా వేస్తే 250 గ్రాముల బియ్యం తక్కువస్తాయి కదా అని స్థానిక డీలర్ కొత్తకొండ సత్తయ్యను ప్రశ్నించగా డీలర్ సత్తయ్య మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు, రైస్మిల్లర్లు ప్రజాపంపిణీ కోసం డీలర్లకు పంపించే బస్తాలలో కోతలు పెడుతున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక బస్తా 50.600కిలోలు రావాలి కానీ ఒక్కొక్క బస్తా 40, 43, 41, 39 కిలోలు వస్తే మేము ఎలా పంపిణీ చేస్తామని వాపోయారు. అధికారుల నిర్లక్ష్యంతో మేము ప్రజలకు సమాధానం చెప్పలేక పోతున్నామని మండిపడ్డారు. మేము ఎన్నిసార్లు పై అధికారులకు చెప్పిన నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని చేసేది ఏమిలేక ప్రజలనే మెప్పించుకొని, మేము కూడా ప్రజలకు బస్తా వేసి బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. మేము ఎలా అయితే ప్రజలకు సరైన తూకం వేసి బియ్యం పంపిణీ చేస్తున్నామో మా డీలర్లకు కూడా అధికారులు అలానే సరైన కాంటా వేసి ఇవ్వాలి. ప్రతి నెల నష్టపోవడం మా వల్ల కావడం లేదని మేము ప్రజలకు న్యాయం చేయలేకపోతున్నామని తీన్మార్ మల్లన్న టీంకి డీలర్ సత్తయ్య తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు అఖిల్ పాషా మాట్లాడుతూ పేద ప్రజలకు రావాల్సిన రేషన్ బియ్యంలో



కూడా అవకతవకలు చేయడానికి అధికారులకు, నాయకులకు సిగ్గుచేటు. అధికారులు డీలర్లకు తూకంలో కోత పెడితే డీలర్లు పేద ప్రజలకు పంపిణీ చేసే క్రమంలో కోతలు పెడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో పేద ప్రజలు తినే బియ్యంలో కూడా మోసం చేస్తున్నారని మండిపడ్డారు. రైస్ మిల్లర్లు మరియు గోదాం బాద్యుల మోసాన్ని పౌరసరఫరాల శాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, అధికారులు వెంటనే పరిశీలించి, బస్తాలు సరైన తూకం వేసి డీలర్లకు పంపిణీ చేయాలని కరీంనగర్ తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు అఖిల్ పాషా డిమాండ్ చేశారు.

# ప్రమోషన్ బదిలీల షెడ్యూల్‌ను పునః ప్రారంభించాలి

**జనగామ మార్చి 08 (ప్రజామంటలు):** వాయిదా పడిన ప్రమోషన్ బదిలీల షెడ్యూల్ను ప్రభుత్వం జోక్యం చేసుకొని పునః ప్రారంభించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు అన్నారు. విద్యాభివృద్ధికి, సమస్యల పరిష్కారానికై టీఎస్ యుటిఎఫ్ అభ్యర్థి పాపన్న మాణిక్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. హైదరాబాద్ రంగారెడ్డి మహబూబ్ నగర్ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం జనగామ మండలంలోని పలు పాఠశాలలను సందర్శించారు. మోడల్ స్కూల్ చౌడారం జడ్పిహెచ్ఎస్ మరిగడి, ఎర్రగొల్లపాడు, గానుగు పహాడ్, వడ్లకొండ, నర్మెట మండలంలోని హన్మంతపూర్ పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక విద్యారంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయిందని అన్నారు. అన్ని పాఠశాలల్లో పండిత వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను ఉన్నితీకరించి తక్షణమే పదోన్నతులు కల్పించాలని కోరారు. శాసనమండలి ఎన్నికల్లో పోటీ చేస్తున్న పాపన్న మాణిక్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు



కార్యక్రమంలో జనగామ మండల ప్రధాన కార్యదర్శి గుడుగుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నిట్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**హన్మకొండ మార్చి 08 (ప్రజామంటలు):** నిట్ (వరంగల్) లో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సెల్ అనేక కార్యక్రమాలను నిర్వహించింది. నిట్ లోని మహిళా విద్యార్థులు మరియు మహిళా అధ్యాపకుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ఇతర పోటీలను నిర్వహించారు. హైదరాబాద్‌లోని నల్ల మల్లా రెడ్డి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ డైరెక్టర్ డాక్టర్ దివ్య నల్ల "విద్యలో మహిళల పరిపాలనా ప్రయాణం" అనే అంశం పై ప్రసంగించారు. పని ప్రదేశంలో మహిళలు ఎదుర్కొనే సవాళ్లు, మహిళలు తమ పనిని మరియు గృహ జీవితాన్ని సమతుల్యం చేసుకోవడానికి ఎలా కష్టపడుతున్నారు పై వారు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐటీడబ్ల్యూలోని మహిళా అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, సెక్యూరిటీ గార్డులు, హాస్టల్ ఉద్యోగులు, కేర్‌టేకర్లు, మెస్ వర్కర్లు పాల్గొన్నారు. ముఖ్య అతిథి డాక్టర్ జ్యోతి బాల తన ఆలోచనాత్మకమైన మరియు అత్యంత స్ఫూర్తి దాయకమైన ప్రసంగంలో సమకాలీన దృశ్యంలో మహిళల పాత్ర గురించి మాట్లాడారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ ఎన్వీ రమణారావు శక్తి, ప్రేమ, త్యాగం, ధైర్యానికి స్త్రీ నిలువెత్తు నిదర్శనమని, పురుషులతో పోలిస్తే స్త్రీలే ఎక్కువ అన్న సత్యాన్ని పునరుద్ఘాటించారు. మహిళలు ఇప్పుడు స్వయం సమృద్ధి, బాగా అవగాహన మరియు ఆర్థికంగా స్వతంత్రంగా ఉన్నారు. క్రీడలు,




రాజకీయాలు, విద్యావేత్తలు, సైన్స్ ఇలా ప్రతి రంగంలో, మహిళలు అపారమైన విజయాలు సాధించారని ఆయన తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని నిట్ మహిళా ఉద్యోగినిలను బహుమతులతో సత్కరించారు.

## సుందరయ్యనగర్ కాలనీలో మహిళా దినోత్సవ వేడుకలు

**ఎల్కతుర్తి మార్చి 08 (ప్రజామంటలు):** ఎల్కతుర్తిలో కొత్తగా నిర్మించిన సుందరయ్య కాలనీలో మహిళా దినోత్సవ జరుపుకోవడం, జరిగింది. ఈ



కార్యక్రమంలోవ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు లోకిని స్వరూప కు శాలువా కప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దుంపటి అరుణ, జంగం సరిత, అంబాల మమత, జనగాం సరోజ, గొల్ల రాధ , గొడిశాల సంధ్య, ఇల్లందుల జమున, అల్లి సుమలత, సిఐటియు, మండల కన్వీనర్, వీణవంక, రమేష్ చారి, ముద్రకోల యాదగిరి, ముద్రగోల్ల వెంకటేష్, తూర్పాటి శ్రీను, జంగం శ్రీను, అన్న రాజకుమార్, మరియు, గుడిసె వాసులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




కోరుట్ల లిటిల్ ఫ్లవర్ హై స్కూల్‌లో మహిళా దినోత్సవం

### మహిళా దినోత్సవం సందర్భంగా

## అధ్యాపకురాళ్లకు ఆటల పోటీలు

**జనగామ మార్చి 08 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని శామీర్ పేట మహిళా గిరిజన డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



సందర్భంగా కళాశాలలో అధ్యాపకురాళ్లకు క్రీడలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. హరిప్రియ, వైస్ ప్రిన్సిపల్ రజిత, అధ్యాపక బృందం, విద్యార్థినీలు పాల్గొన్నారు. శ్రీకల్ప ఆర్గనైజేషన్, కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, జనగామ ఎస్.ఐ. రఘుపతి, మున్సిపల్ కౌన్సిల్, డిస్టిక్ హ్యూమన్ రైట్స్ చైర్మన్ అనిత, సఖి సెంటర్ పవిత్ర , జానపద సింగర్ మౌనిక, కోలాటం స్పెషలిస్ట్ సుగుణలకు సన్మానం చేశారు.

### తలసేమియా సికిల్ సెల్

## సొసైటీలో మహిళా దినోత్సవ వేడుకలు

**హైదరాబాద్ మార్చి 08 (ప్రజామంటలు):** తలసేమియా సికిల్ సెల్ సొసైటీ (టీఎస్‌సీఎస్) మహిళా దినోత్సవ వేడుకలను శివరాంపల్లిలోని టీఎస్‌సీఎస్



కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో టీఎస్‌సీఎస్ ప్రెసిడెంట్ చంద్రకాంత్ అగర్వాల్ సీఈవో డాక్టర్ సుమన్‌జైన్, ఉపాధ్యక్షురాలు రత్నావళి కొత్తపల్లి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. కీలక పాత్ర పోషిస్తున్న డాక్టర్ సుమన్ జైన్ తలసేమియా మరియు సికిల్ సెల్ సొసైటీకి ఆమె చేసిన నిష్కళంకమైన, తిరుగులేని సేవలను పరిగణనలోకి తీసుకుని, రాజ్ భవన్ మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధులలో ఒకరిగా గవర్నర్ ఆమెను ఆహ్వానించారు.

### మహిళా డా. విధ్యావతిని

## సన్మానించిన సీనియర్ సిటిజన్స్

**కాగజ్ నగర్ మార్చి 08 (ప్రజామంటలు):** మహిళా దినోత్సవం సందర్భంగా ఎల్లాగౌడ్ తోటలోని పిహెచ్‌సి డాక్టర్ విద్యావతి ని, వారి



మహిళా ఉద్యోగులను సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ తరపున హాస్పిటల్ లో ఘనంగా సన్మానించి వారి సేవలు ప్రజలకు సంతృప్తి కరంగా ఉపయోగపడుతున్నాయని కొనియాడారు, ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ, స్థానిక తహసిల్దార్ ప్రమోద్ కుమార్, కమీషనర్ మున్సిపాలిటీ, అంజయ్య, సంఘ జిల్లా కార్యదర్శి యూ. నారాయణ, నాయకులు కలికోట రమణయ్య, వహాబ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు దేవయ్య మరియు మార్త ఉపేందర్ తదితరులు పాల్గొన్నారని మార్త సత్యనారాయణ రాష్ట్ర కార్యదర్శి తెలిపారు.

## పిఆర్టియు టిఎస్ ఆధ్వర్యంలో
# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**జనగామ మార్చి 08 (ప్రజామంటలు):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పిఆర్టియు టిఎస్ జనగామ మండల శాఖ మహిళా అధ్యక్షురాలు కొప్పుల



ఉమాదేవి ఆధ్వర్యంలో మహిళా సదస్సు నిర్వహించారు. జనగామ జిల్లా బాలికా, శిశు సంరక్షణ అధికారిణి శ్రీమతి గౌసియా, జనగామ మండల అధికారి భగవాన్, జనగామ మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ నల్ల విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కొల్ల మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి అతిథులు గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొగ్గారపు శ్రీనివాసు, ప్రధాన కార్యదర్శి జలీల్ రాష్ట్ర బాధ్యులు గాయని విజయశ్రీ, స్వప్న అన్నపూర్ణ, ఉమాదేవి, మాధవీలత హరిత, కవిత పాల్గొన్నారు.

## ఆయిల్ పాము
# మొక్కలపెంపకంపై అవగాహన

**కోరుట్ల మార్చ్ 08 (ప్రజామంటలు):** కోరుట్ల మండలం లోని మాదాపూర్ గ్రామంలో ఆడెపు అశోక్ పొలం లో ఆయిల్ పామ్ మొక్కల ప్లాంటేషన్ గురించి జిల్లా వ్యవసాయ అధికారి మరియు జిల్లా ఉద్యాన శాఖ అధికారి రైతులకు



అవగాహన కల్పించారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలిపారు. నాలుగు సంవత్సరాల వరకు మొక్కను ఎలా కాపాడుకోవాలో దాని నీటి యాజమాన్యం మరియు అంతర పంటల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు చీటీ వెంకటరావు జిల్లా ఉద్యాన శాఖ అధికారి ప్రతాప్, సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్, సహాయ వ్యవసాయ సంచాలకులు (సాంకేతిక) కల్పన, జెడ్పీటీసీ లావణ్య, ఎంపీపీ తోట నారాయణ, వైస్ ఎంపీపీ, గ్రామ సర్పంచ్ రాజేష్, జోగన్ పల్లె గ్రామ సర్పంచ్ పాక్స్ అధ్యక్షులు ఆదిరెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ మల్లారెడ్డి, జోగిని పల్లె గ్రామ ఉప సర్పంచ్ తిరుపతి రెడ్డి, ఉద్యాన శాఖ అధికారి శ్యామ్, రమేష్ ఏఈవో రాఘవేంద్ర, గ్రామ రైతులు పాల్గొన్నారు.



మెటుపల్లి లో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా న్యాయదులను, పోలీసులను సన్మానించిన మెటుపల్లి బార్ అసోసియేషన్

# విజ్ఞాన్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

**హుజూరాబాద్ మార్చి 08 (ప్రజామంటలు):** హుజూరాబాద్ పట్టణంలోని విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ కేక్ కోసి, వేడుకలను ప్రారంభించారు. అనంతరం మహిళా టీచర్లు,



ఆయాలను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ మాట్లాడుతూ.... మహిళలు మహారాణులని, వారు లేనిదే సృష్టి లేదని, ఒక తల్లిగా, అక్కగా, చెల్లిగా, భార్యగా తమ బాధ్యతలను నెరవేరుస్తున్నారని, మహిళలను ఈ ఒక్క రోజే కాకుండా ప్రతిరోజు గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపాల్ కొండబత్తిని శ్రీనివాస్, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# త్రివిక్రమ్, మహేశ్ సినిమాపై భారీ అంచనాలు

### ఉగాదికి ఫస్ట్ లుక్ విడుదల చేసే అవకాశం

అతడు,ఖలేజా తర్వాత సూపర్ స్టార్ మహేశ్ బాబు త్రివిక్రమ్ కాంబోలో మూవీ వస్తున్న విషయం తెలిసిందే. ఇక ఈ చిత్రం ఎప్పుడు అనౌన్స్ చేశారో అప్పటి నుంచి భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. మహేశ్ సరసన పూజా హెగ్డే నటిస్తోంది. అయితే ఈ సినిమా నుంచి ఓ ఇంట్రెస్టింగ్ అప్డేట్ అయితే వచ్చింది. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమా.. ఏప్రిల్ నెలాఖరుకు పాటలు ఒక ఫైట్ మినహా మిగతా టాకీ పార్ట్ అంతా పూర్తి చేసేలా ప్లానింగ్ చేశారట. త్రివిక్రమ్ పక్కా ప్లానింగుతో ఈ సినిమా విషయంలో ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది. మహేష్ బాబు తన 28వ చిత్రం.. కాబట్టి ప్రస్తుతానికి ఈ సినిమాను ఎంబి 28 వర్కింగ్ టైటిల్‌తో పిలుస్తున్నారు. ఈ సినిమాలో మొత్తం మూడు ఫైట్లు ఉండనున్నాయని సమాచారం. ఇక ఈ చిత్ర టైటిల్ను ఛస్తే అని ఫిక్స్ చేసినట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. ఇందులో ఎంత నిజం ఉందో అంటే అధికారిక ప్రకటన వచ్చేదాక వేచి చూడాల్సిందే. ఇక ఇటీవల మహేశ్ సోషల్ మీడియాలో మహేష్ బాబు ఫోటోలు పోస్ట్ చేసిన విషయం గుర్తు ఉండే ఉంటుంది. స్లీవ్ లెస్ టీ షర్టులో మహేష్ కండలు చూపిస్తూ కనిపించారు. అయితే ఈ కండలు త్రివిక్రమ్ దర్శకత్వంలో చేస్తున్న తాజా సినిమా కోసమా? ఆ తర్వాత దర్శక ధీరుడు రాజమౌళితో చేయబోయే పాన్ ఇండియా / వరల్డ్ సినిమా కోసమా? అనేది తెలియాలంటే కొన్ని రోజులు వెయిట్ చేయక తప్పదు.ఇక ఈ సినిమాను హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై సూర్యదేవర రాధాకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'మహర్షి' తర్వాత మరోసారి మహేష్ బాబు సరసన పూజా హెగ్డే కథానాయికగా నటిస్తున్నారు. ఇందులో మరో కథానాయికగా శ్రీలీల నటిస్తున్నారు. ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తున్నారు. సినీ వర్గాల నుండి అందుతున్న సమాచారం ప్రకారం ఏప్రిల్ నెలలో సినిమా లోని పాటలు మరియు యాక్షన్ సన్నివేశాలు మినహా మొత్తం చిత్రీకరణ



ముగించాలని భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే త్రివిక్రమ్ ఆ దిశగా ఎ÷-లాన్ చేసి షూట్ చేస్తున్నాడు. ఒక వైపు షూటింగ్ ను చకచక పూర్తి చేస్తూనే మరో వైపు సినిమా ఫస్ట్ లుక్ ను కూడా విడుదల చేసేందుకు గాను ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం అందుతోంది. ఉగాది సందర్భంగా మహేష్ బాబు.. త్రివిక్రమ్ కాంబినేషన్ లో సినిమా ఫస్ట్ లుక్ ను విడుదల చేయబోతున్నారు. ఆసమయంలోనే సినిమా టైటిల్ ను కూడా త్రివిక్రమ్ అధికారికంగా ప్రకటించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.

# ఎన్టీఆర్ సినిమాలో శ్రీకాంత్

యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ దర్శకుడు కొరటాల శివ సూపర్ డూపర్ బ్లాక్ బస్టర్ కాంబినేషన్. గతంలో జనతా గ్యారేజ్ వంటి సూపర్ డూపర్ హిట్టు కొట్టిన ఈ కాంబో మరోసారి సందడి చేయబోయేందుకు వస్తుంది. అయితే జూనియర్ ఎన్టీఆర్ కు ఇది 30వ సినిమా కావడంతో దీనికి ఎన్టీఆర్ 30 అనే వర్కింగ్ టైటిల్ పెట్టారు. ఈ సినిమాకు సంబంధించిన ఓ లేటెస్ట్ అప్ డేట్ ఇప్పుడు బయటకు వచ్చింది. ఈ సినిమాలో తాజాగా టాలీవుడ్ సీనియర్ హీరో శ్రీకాంత్ కూడా నటించబోతున్నారని సమాచారం. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటించక పోయినప్పటికీ.. శ్రీకాంత్ కీలక పాత్రలో కనిపించడం ఖాయమని అంతా అంటున్నారు. ఇటీవలే హీరో శ్రీకాంత్ వారసుడు చిత్రంలో కనిపించి మెప్పించారు. హీరో విజయ్ దళపతిగా అన్నగా చేసి అద్భుతమైన హావభావాల్ని పండించాడు. అంతేకాకుండా ఈ చిత్రంలో జూనియర్ ఎన్టీఆర్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ నటించబోతున్నట్లు చిత్ర బృందం ఇప్పటికే తెలిపింది. అలాగే బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ ఈ చిత్రంలో విలన్ పాత్రలో కనిపించ బోతున్నట్లు సమాచారం. ఈ సినిమా ఓ కల్పిత దీవి. పోర్టు నేపథ్యంలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు డైరెక్టర్ కొరటాల శివ. కథా నేపథ్యం ఈ ట్వంటీయెత్ సెంచరీ కాదని సమాచారం. సెమీ పీరియాడిక్ బ్యాక్ డ్రాప్ సెలెక్ట్ చేశారట డైరెక్టర్. అంతేకాకుండా హైదరాబాద్ లో ఈ చిత్రం కోసం భారీ సెట్ కూడా వేస్తున్నారట. భాగ్య



నగరంలో కొంత ఆ తర్వాత ఏపీలోని విశాఖ గోవా ఏరియాల్లో మరికొంత షూటింగ్ చేయాలని ప్లాన్ చేశారట.

# శరవేగంగా ఆర్‌సి 15 షూటింగ్

### చరణ్ లుక్స్‌పై అభిమానుల ఆసక్తి

మెగా అభిమానులతో పాటు ప్రేక్షకులు కూడా ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్న చిత్రం ఆర్‌సి. లెజెండరీ దర్శకుడు శంకర్ తెరకెక్కిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో చరణ్ ద్విపాత్రాభినయం చేస్తున్నాడు. ఇప్పటికే లీకైన చరణ్ లుక్స్ సినిమాపై విపరీతమైన అంచనాలు నెలకొల్పాయి. 'ఆర్ఆర్ఆర్' సినిమాతో చరణ్‌కు అంతర్జాతీయ స్థాయిలో క్రేజ్ వచ్చింది. దాంతో చరణ్ సినిమాకు సంబంధించి ఎలాంటి అప్‌డేట్‌లు వచ్చిన అవి క్షణాల్లో వైరల్ అవుతున్నాయి. కాగా తాజాగా ఈ సినిమా టైటిల్‌కు సంబంధించిన ఓ వార్త నెట్టింట తెగ వైరల్ అవుతుంది. ఈ సినిమాకు సీ.ఈ.ఓ అనే టైటిల్‌ను ఫిక్స్ చేసినట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో రామ్‌చరణ్ రెండు పాత్రల్లో ఒక దాంట్లో సీ.ఈ.ఓ గా కనిపించనున్నాడట. దాంతో ఈసినిమాకు అదే టైటిల్‌ను ఫిక్స్ చేసినట్లు తెలుస్తుంది. అయితే ఇందులో నిజమెంతుందో తెలియాలంటే మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే. గతంలోనూ ఈ సినిమాకు సర్కారోడు అనే టైటిల్‌ను ÷నైల్ చేసినట్లు వార్తలు వచ్చాయి. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు




అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నాడు. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాలో ఎస్.జె సూర్య, సునీల్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. నటి అంజల్, రామ్ చరణ్ భార్యగా కనిపించనుంది.

## మీటర్‌తో వస్తున్న కిరణ్ అబ్బవరం

ఇటీవల 'వినరో భాగ్యము విష్ణుకథ' చిత్రంతో ఆకట్టుకున్న కిరణ్ అబ్బవరం.. ఏప్రిల్ 7న 'మీటర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకొస్తున్నాడు. అతుల్య రవి హీరోయిన్. రమేష్ కాదూరి దర్శకత్వంలో చెర్రీ, హేమలత నిర్మిస్తున్నారు. మంగళవారం ఈ సినిమా టీజర్‌ను దర్శకుడు బాబీ లాంచ్ చేశాడు. ఈ సందర్భంగా బాబీ మాట్లాడుతూ 'రమేష్ నా దగ్గర అసిస్టెంట్‌గా చేశాడు. అందుకే ఈ సినిమా బాధ్యత నాపై కూడా ఉంటుంది. కిరణ్‌కి ఈ మూవీ కొత్త మీటర్ సెట్ చేస్తుందని నమ్ముతున్నా. టీజర్ చూస్తుంటే పక్కా మాస్ మూవీ అని అర్థమవుతుంది' అని చెప్పాడు. కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ 'చిన్నప్పట్నుంచీ ఎలాంటి సినిమాలైతే చూసి విజిల్స్ వేశానో.. అలాంటి సినిమానే 'మీటర్'. హై లెవల్ ఎనర్జీ ఉండే సబ్జెక్ట్ ఇది. థియేటర్స్‌లో ప్రేక్షకులు కచ్చితంగా ఎంజాయ్ చేస్తారు. రవితేజ గారి సినిమాలు ఇడియట్, అమ్మ నాన్న తమిళమ్మాయి తరహాలో ఉంటుంది' అని అన్నాడు. 'మా సినిమాపై చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. సపోర్ట్ చేసిన వారందరికీ థ్యాంక్స్' అని చెప్పాడు దర్శకుడు రమేష్. చెర్రీ మాట్లాడుతూ 'పక్కా కమర్షియల్ మాస్ ఎంటర్‌టైనర్ ఇది. చాలా డైనమిక్‌గా ఉండబోతుంది. కిరణ్‌లోని మాస్ అవతార్‌ను చూస్తారు. మైత్రి మూవీ మేకర్స్ సంస్థ మాకు అండగా నిలిచింది' అన్నారు. సప్తగిరి, సాయి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు వెరైటీ పాత్రలతో మామా మశ్చీంద్ర

సినిమా, సినిమాకి వేరియేషన్స్ చూపిస్తూ కొత్త తరహా స్క్రిప్టులను సెలెక్ట్ చేసుకుంటున్నాడు సుధీర్ బాబు. ఇప్పుడు ఏకంగా మూడు డిఫరెంట్ గెటప్స్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. తను హీరోగా నటుడు, రచయిత హర్షవర్ధన్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'మామా మశ్చీంద్ర'. ఇందులో సుధీర్ మూడు పాత్రల్లో కనిపించనున్నాడు. ఇటీవల హెవీ వెయిట్ ఉన్న 'దుర్గ'గా, ఓల్డ్ డాన్ 'పరశురామ్'గా రెండు పాత్రలకు సంబంధించిన లుక్స్‌తో సర్‌ప్రైజ్ చేశాడు సుధీర్ బాబు.



మంగళవారం 'డీజే' అనే క్యారెక్టర్‌ను పరిచయం చేశారు మేకర్స్. ఇందులో టీ షర్ట్, జీన్స్ వేసుకుని, హెడ్‌సెట్‌తో ట్రెండీగా కనిపిస్తున్నాడు. ఈషా రెబ్బా, మృణాళిని రవి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. తెలుగు, హిందీ భాషల్లో డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్‌రావు నిర్మిస్తున్నారు. చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నాడు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణను అడ్డుకుంటున్నవారిపై
# చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**ఎల్కతుర్తి మార్చి 08 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలోని బావు పేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేయడానికి చేసే ప్రయత్నాలను కొందరు కుట్ర దారులు ఆవిష్కరించకుండా దుష్ప్రచారం చేస్తూ ఆపడం



జరుగుతుంది. ఇలాంటి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కమిటీ బావుపేట గ్రామానికి చేరుకొని స్థలాన్ని పరిశీలించగా ఏ రకమైన ఇబ్బందులు లేనందున గ్రామం మొత్తం అందరు కోరినట్టుగానే అదే స్థానంలో నిర్మాణానికై గ్రామ తీర్మానం చేయడం జరిగినది. ఇందులో పాల్గొన్న రాష్ట్ర నాయకులు తీర్మానించడం జరిగినది. ఇందులో జన్ను నరసయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తూముల సదానందం, రాష్ట్ర అధికార ప్రతినిధి తొందూరు ఎల్లయ్య, రాష్ట్ర కార్యదర్శి దాట్ల రామ్, గ్రామ సర్పంచ్ తాదూరు చిరంజీవి, మద్రి సురేందర్, బడిసె సంపత్ బందెల రామచందర్, దాట్ల రవీందర్ పాల్గొన్నారు.

## ముదిరాజ్ భవన్‌లో
# మహిళా దినోత్సవ వేడుకలు

### పోటీల నిర్వహణ, ప్రైజ్ ల అందజేత

### ఉత్తమ సేవలందించిన వారికి సన్మానం

**సికింద్రాబాద్ మార్చి 08 (ప్రజామంటలు):** న్యూ బోయిగూడ లోని ముదిరాజ్ భవన్ లో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహిళా



విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు మేకల శారద, సిటీ ప్రెసిడెంట్ బి.మాలతి ఆధ్వర్యంలో రంగోలి, మెహందీ, హెయిర్ స్టైల్ పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందచేశారు. ఆయా రంగాల్లో ఉత్తమ సేవలను అందించిన మహిళలను సన్మానించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ముదిరాజ్ మహాసభ నాయకులు చెన్నయ్య, ప్రకాశ్, శ్రీకాంత్, సురేందర్, రాజేంద్రప్రసాద్, వెంకటేశ్వర్లతో పాటు మహిళా విభాగం నాయకులు అండాలు, ఇందిరా, మాధవి, స్వర్ణమాల, గీత, వాణి, శోభారాణి, పాల్గొన్నారు.

## బౌద్ధనగర్ కమ్యూనిట్
# హాల్ ను సందర్శించిన ఏసీపీ

**సికింద్రాబాద్ మార్చి 08 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ సెగ్మెంట్ పరిధిలోని బౌద్ధనగర్ కమ్యూనిటీ హాల్ ను బుధవారం ఈస్ట్ జోన్ ఏసీపీ శ్రీనివాస్ సందర్శించారు. త్వరలో కమ్యూనిటీ హాల్ మొదటి, రెండో అంతస్తులో కొత్తగా బౌద్ధనగర్ పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేయనున్నారు.



ఈసందర్భంగా స్థానిక కార్పొరేటర్ కంది శైలజ, స్థానిక నాయకులు ఏసీపీ శ్రీనివాస్ ను సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కంది నారాయణ, బెజ్జంకి రాజేశ్, అంకం భరత్, తదితరులు పాల్గొన్నారు.





శాతవాహన హైస్కూల్‌లో మహిళా దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయినులను విద్యార్థులు సన్మానించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. నిర్వాహకుడు శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com